ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమీకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం



తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

పాలనలో వేగం పెంచండి..
మంత్రులకు ముఖ్యమంత్రి ఆదేశం!



- అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం
- శీతాకాలానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలి
- మారుమూల ప్రాంతాల్లో నిత్యావసర సరుకుల నిల్వలు పెంచాలి

TUESDAY 3RD NOVEMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 228 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 03, నవంబర్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :228 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJ-GIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

పరిశుభ్ర హైదరాబాద్..
ట్రాఫిక్ రహిత నగరమే లక్ష్యం

- చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- శుద్ధి చేసిన నీటితో తాగునీటి ఆదాకు చర్యలు
- అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ మార్గాల నిర్మాణానికి ప్రణాళికలు
- సీఎం రేవంత్ రెడ్డి



అభివృద్ధి పనులకు వేగం పెంచాలి!

- రహదారులు, భవనాల శాఖ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష
- ఆల్వాల్, వరంగల్ ఆసుపత్రులు ఈ ఏడాదిలోనే ప్రారంభించాలి
- ఉస్మానియా, నిమ్స్ విస్తరణ పనులు వేగవంతం చేయాలి
- 85వ భారత రహదారుల కాంగ్రెస్ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలి

హైదరాబాద్, నవంబర్ 2 అక్షరం ప్రతినిధి:

రాష్ట్రంలో కొనసాగుతున్న రహదారులు, భవన నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. డా. బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రహదారుల నిర్మాణ పనులు, హోమ్ రహదారులు, ఉస్మానియా, నిమ్స్ ఆసుపత్రుల విస్తరణ, నూతన హైకోర్టు భవన నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, నిర్మాణాల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రహదారుల పనులను వేగవంతం చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు.

వివరాలు 2లో





అమిత్ షా పర్యటనపై
పొన్నం ప్రభాకర్ ధ్వజం

- కాంగ్రెస్‌ను విమర్శించడానికే హైదరాబాద్ పర్యటన పరిమితం
- తెలంగాణ విభజన హామీలపై ఎందుకు మాట్లాడలేదు?
- కేంద్రం ఇచ్చిన హామీలపై బహిరంగ చర్చకు సిద్ధమా?

హైదరాబాద్, నవంబర్ 2 అక్షరం ప్రతినిధి:

కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన కాంగ్రెస్ పార్టీని విమర్శించడానికే పరిమితమైందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. వివరాలు 2లో



మూడు కీలక నిర్ణయాలు.. దేశానికి కొత్త దిశ!



- సౌర విద్యుత్తుతో స్వచ్ఛ ఇంధన లక్ష్యాలకు బలం
- వీబీ-జీ రామ్ జీ పథకానికి ఫిర్యాదుల పరిష్కార నిబంధనలు
- నౌకాదళానికి ఎనిమిది ఆధునిక యుద్ధనౌకలు
- రూ.53,800 కోట్లతో రక్షణ రంగంలో భారీ ఒప్పందాలు

న్యూఢిల్లీ, నవంబర్ 2అక్షరం ప్రతినిధి:

దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చేందుకు సౌర విద్యుత్తు కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. స్వచ్ఛ ఇంధన వినియోగాన్ని పెంచే దిశగా సౌర విద్యుత్తు ప్రధాన చోదకశక్తిగా నిలుస్తోందని తెలిపారు. సంప్రదాయ ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గిస్తూ పర్యావరణహిత విద్యుత్తు ఉత్పత్తిని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. దేశ ఇంధన భద్రతతోపాటు పర్యావరణ పరిరక్షణకు సౌర విద్యుత్తు విస్తరణ దోహదపడుతుందని పేర్కొన్నారు. వివరాలు 2లో

ప్రధాని మోదీతో ఒడిశా గవర్నర్ భేటీ

- ప్రధాని కార్యాలయంలో మర్యాదపూర్వక సమావేశం
- గవర్నర్ బ్రిజ్ మోహన్ రామ్ కలయిక
- భేటీ వివరాలు వెల్లడికాని వైనం
- సమావేశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి

న్యూఢిల్లీ, నవంబర్ 2 అక్షరం ప్రతినిధి:

ఒడిశా గవర్నర్ బ్రిజ్ మోహన్ రామ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి నివాసం లేదా కార్యాలయంలో జరిగిన ఈ భేటీకి సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికాలేదు. గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న బ్రిజ్ మోహన్ రామ్ ప్రధానిని కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశానికి సంబంధించిన సమాచారాన్ని ఒడిశా గవర్నర్ కార్యాలయం సామాజిక మాధ్యమ వేదిక ద్వారా వెల్లడించింది. ప్రధాని నరేంద్ర మోదీతో గవర్నర్ భేటీ కావడం సాధారణ పరిపాలనా సంప్రదాయాల్లో భాగంగా జరిగే మర్యాదపూర్వక సమావేశం అయి ఉండవచ్చని భావిస్తున్నారు.

వివరాలు 2లో



అమిత్ షా సభతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదు!

- కేంద్ర హామీలపై సమాధానం చెప్పాలి: మహేష్‌కుమార్ గౌడ్
- విభజన హామీలు, నిధుల విడుదలపై నిలదీత
- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏమయ్యాయి?
- తెలంగాణకు చేసిన మేలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

హైదరాబాద్, నవంబర్ 2 అక్షరం ప్రతినిధి:

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్‌లో నిర్వహించే సభ, పాదయాత్రల వల్ల తెలంగాణకు ఎలాంటి ప్రయోజనం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ విమర్శించారు. కేంద్రంలో 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్ర చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చి రాజకీయ ప్రసంగాలు చేయడం కంటే ముందుగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వివరాలు 2లో



మొదటిపేజీ తరువాయి

అమిత్ షా పర్యటనపై పొన్నం ప్రభాకర్ ధ్వజం

హైదరాబాద్, నవంబర్ 2 అక్షరం ప్రతినిధి:

కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన కాంగ్రెస్ పార్టీని విమర్శించడానికే పరిమితమైందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన హామీలు, వాటి అమలుపై అమిత్ షా ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక సమస్యలపై సమాధానాలు చెబుతారని ఆశించామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడానికే ఆయన పర్యటనను వినియోగించుకున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణను ఏటీఎంగా అభివర్ణించిన బీజేపీ నేతలు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా అదే తరహా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. చొరబాటుదారులకు ఓటు హక్కు కల్పించడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అయితే కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న అమిత్ షా, దేశంలోకి చొరబాటుదారులు ప్రవేశించి ఓటర్లుగా నమోదయ్యే పరిస్థితి ఎందుకు ఏర్పడిందో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. విదేశీయుల ఓట్లు తొలగించామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం, వారిలో ఎంతమందిని వారి దేశాలకు తిరిగి పంపించిందో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియలో ఎంతమంది విదేశీయుల ఓట్లు తొలగించారో ఆధారాలతో ప్రజలకు వివరించాలని కోరారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఓటర్ల పేర్లు తొలగించడంపైనే కాంగ్రెస్ ప్రధానంగా ప్రశ్నిస్తోందని తెలిపారు. ఓట్ల తొలగింపు దరఖాస్తులు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యాలయాల నుంచే పంపిణీ అవుతున్నాయన్న ఆరోపణలపైనా అమిత్ షా సమాధానం చెప్పాలని నిలదీశారు.తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న పన్నుల ఆదాయం ఎంత? తిరిగి రాష్ట్రానికి అందిస్తున్న నిధులు ఎంత? అనే అంశాలపై బహిరంగ చర్చకు రావాలని పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. ప్రధాని మోదీ, అమిత్ షా పాలనలో దేశ ప్రయోజనాల కంటే కొంతమంది పారిశ్రామికవేత్తల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. అంబానీ, అదానీలకు ప్రభుత్వ రంగ సంస్థలు, కీలక ఆస్తులను అప్పగిస్తున్నారని ఆరోపించారు. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మణిపూర్‌లో పరిస్థితులు మండిపోతున్నా, అరుణాచల్ ప్రదేశ్‌లో సమస్యలు తలెత్తుతున్నా కేంద్రం తగిన విధంగా స్పందించడం లేదని అన్నారు. దేశవ్యాప్తంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన హోంమంత్రి స్థానిక రాజకీయాలకే పరిమితం కావడం సరికాదని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమ పాలన అందిస్తోందని మంత్రి పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉద్యోగ నియామకాలు సహా పలు పథకాలు అమలవుతున్నాయని వివరించారు. ప్రజలు ఏ గడపకు వెళ్లినా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కనిపిస్తున్నాయని అన్నారు. మరోవైపు బీజేపీ గతంలో ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. రైతులకు నెలవారీ పింఛన్లు, ఉచిత విద్యుత్, ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు, ధరలను 30 శాతం తగ్గించడం, లీటరు పెట్రోల్‌ను రూ.50కే అందించడం వంటి హామీల పరిస్థితి ఏమైందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలపై చర్చకు తాము సిద్ధమని, బీజేపీ కూడా తన హామీలపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న కరువు పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో అమిత్ షా నిర్వహించిన ర్యాలీలను అన్ని రాష్ట్రాల్లో చేపట్టాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై పార్లమెంటులో చర్చ చేపట్టాలని, ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించాలని కోరారు. ఢిల్లీలో జరిగిన ర్యాలీకి ప్రతిస్పందనగా హైదరాబాద్‌కు వచ్చి రాజకీయ విమర్శలు చేయడం కాదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే చిత్తశుద్ధి ఉంటే దేశవ్యాప్తంగా పారదర్శక చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వాతంత్ర్యం కోసం గతంలో కాంగ్రెస్ నేతలు పోరాడారని, ఇప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

అభివృద్ధి పనులకు వేగం పెంచాలి!

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రహదారుల పనులను వేగవంతం చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు. హామ్ విధానంలో నిర్మిస్తున్న రహదారుల పురోగతిని సమీక్షిస్తూ క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రహదారులు మెరుగుపడితే గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలు, నగరాలకు రాకపోకలు సులభతరమవుతాయని, పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలకు కూడా ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ఉస్మానియా, నిమ్స్ ఆసుపత్రుల విస్తరణ పనులతో పాటు నూతన హైకోర్టు భవన నిర్మాణాన్ని కూడా ప్రాధాన్యంతో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు.ఆల్వాల్‌లో నిర్మిస్తున్న తెలంగాణ వైద్య విజ్ఞాన సంస్థ ఆసుపత్రి, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలపై మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ రెండు ఆసుపత్రుల పనులను మరింత వేగవంతం చేసి ఈ ఏడాదిలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న అడ్డంకులను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. అత్యాధునిక వైద్య సదుపాయాలు ప్రజలకు చేరువ కావాలంటే ఆసుపత్రుల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నెల 19 నుంచి 22 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ప్రాంగణంలో నిర్వహించనున్న 85వ భారత రహదారుల కాంగ్రెస్ సదస్సు ఏర్పాట్లపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ ప్రతిష్ఠాత్మక సదస్సును విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. దేశవ్యాప్తంగా రహదారుల రంగానికి చెందిన నిపుణులు, అధికారులు, ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. తెలంగాణలో రహదారుల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అవకాశాలను దేశానికి పరిచయం చేసేలా సదస్సు నిర్వహణ ఉండాలని ఆకాంక్షించారు. సదస్సులో ప్రత్యేక తెలంగాణ ప్రదర్శనశాలను ఏర్పాటు చేయడంతో పాటు, డిసెంబర్‌లో జరగనున్న పెట్టుబడుల తెలంగాణ ప్రపంచ సదస్సుకు కూడా ఈ వేదికను సమర్థంగా ఉపయోగించుకోవాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూల పరిస్థితులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారుల రంగంలో చేపడుతున్న ప్రాజెక్టులను ప్రతినిధులకు వివరించేలా ప్రదర్శనలు రూపొందించాలని సూచించారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులను ఆకర్షించడంలో ఈ సదస్సు కీలకంగా నిలవాలని పేర్కొన్నారు. రహదారులు, ఆసుపత్రులు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలతో పాటు అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నిర్దిష్ట సమయంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.

పాలనలో వేగం పెంచండి.. మంత్రులకు ముఖ్యమంత్రి ఆదేశం!

జమ్మూ, నవంబర్ 2 అక్షరం ప్రతినిధి:

దర్బార్ తరలింపు అనంతరం కార్యాలయాలు తిరిగి ప్రారంభమైన వెంటనే జమ్మూలోని పౌర సచివాలయంలో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పరిపాలనా ప్రాధాన్యతలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారంపై సమగ్రంగా చర్చించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు తమ శాఖల పనితీరును వెంటనే సమీక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని స్పష్టం చేశారు. కొత్తగా నియమితులైన మంత్రులు తమ తమ శాఖల పరిధిలో చేపట్టిన కార్యక్రమాలు, అమలవుతున్న పథకాలు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. శాఖల వారీగా సమీక్షలు నిర్వహించి పనుల పురోగతిని అంచనా వేయాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న అడ్డంకులను గుర్తించి వాటిని తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుత పనుల నిర్వహణ కాలం ముగింపు దశకు చేరుకుంటున్న నేపథ్యంలో అభివృద్ధి ప్రాజెక్టుల అమలులో వేగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రాబోయే శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు చేయాలని, అవసరమైన నిత్యావసర వస్తువుల నిల్వలను తగినంతగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా మారుమూల, దూర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సరుకుల కొరత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శీతాకాలంలో రవాణా, సరఫరా వ్యవస్థలకు ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. కొండ ప్రాంతాలు, దూరప్రాంతాల్లో నివసించే ప్రజలకు నిత్యావసర వస్తువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శాఖల మధ్య సమన్వయం పెంచి అవసరమైన నిల్వలు, పంపిణీ వ్యవస్థలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. వచ్చే బడ్జెట్ రూపకల్పన ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. గడువుతో కూడిన ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు ఉపయోగపడే ప్రతిపాదనలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కేవలం కేటాయింపులకే పరిమితం కాకుండా నిధుల వినియోగం, పనుల అమలు, ఫలితాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పరిపాలనలో ప్రజా కేంద్రక విధానాన్ని అనుసరిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

మూడు కీలక నిర్ణయాలు.. దేశానికి కొత్త దిశ!

మరోవైపు భారత నౌకాదళ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర రక్షణ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఎనిమిది ఆధునిక తరం కార్వెట్ యుద్ధనౌకల నిర్మాణం కోసం రక్షణ రంగ ప్రభుత్వ రంగ సంస్థలతో రూ.53,800 కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాలు నౌకాదళానికి అత్యాధునిక యుద్ధనౌకలను సమకూర్చే కార్యక్రమంలో భాగంగా ఉన్నాయి. సముద్ర జలాల్లో దేశ భద్రత, రక్షణ సామర్థ్యాలను పెంచేందుకు ఈ నౌకలు ఉపయోగపడనున్నాయి. సముద్ర మార్గాల పర్యవేక్షణ, రక్షణ కార్యకలాపాల్లో ఆధునిక యుద్ధనౌకలు కీలకంగా నిలవనున్నాయి.ఆధునిక యుద్ధనౌకల నిర్మాణం ద్వారా దేశీయ రక్షణ ఉత్పత్తి రంగానికి కూడా ప్రోత్సాహం లభించనుంది. ప్రభుత్వ రంగ రక్షణ సంస్థలకు భారీ స్థాయిలో పనులు లభించడంతోపాటు, నౌకా నిర్మాణ రంగంలో సాంకేతిక సామర్థ్యాలు పెరిగే అవకాశం ఉంది. ఎనిమిది కార్వెట్ నౌకల రూపకల్పన, నిర్మాణం భారత నౌకాదళ అవసరాలకు అనుగుణంగా చేపట్టనున్నారు. ఈ ఒప్పందాల విలువ రూ.53,800 కోట్లుగా కేంద్ర రక్షణ శాఖ వెల్లడించింది. అయితే నౌకల నిర్మాణ గడువు, సరఫరా షెడ్యూల్ వంటి పూర్తి వివరాలు ప్రకటనలో వెల్లడికాలేదు. దేశ ఇంధన భద్రత, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, సముద్ర రక్షణ సామర్థ్యం.. ఈ మూడు రంగాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు మధ్యాహ్న ముఖ్యాంశాలుగా నిలిచాయి. సౌర విద్యుత్తు విస్తరణ ద్వారా స్వచ్ఛ ఇంధన లక్ష్యాలను చేరుకోవడం, ఫిర్యాదుల పరిష్కార నిబంధనలతో పథకాల అమలును మెరుగుపరచడం, ఆధునిక యుద్ధనౌకలతో నౌకాదళాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలు దేశ అభివృద్ధి, భద్రతకు సంబంధించిన కీలక పరిణామాలుగా మారాయి. రాబోయే రోజుల్లో ఈ నిర్ణయాల అమలు ఏ మేరకు ఫలితాలను ఇస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

ప్రధాని మోదీతో ఒడిశా గవర్నర్ భేటీ

మొదటిపేజీ తరువాయి

అయితే, సమావేశంలో చర్చించిన అంశాలపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. రాష్ట్రానికి సంబంధించిన పరిపాలనా అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలు లేదా ఇతర విషయాలు చర్చకు వచ్చాయా అనే దానిపై స్పష్టత లేదు. ఒడిశా రాష్ట్రానికి గవర్నర్‌గా వ్యవహరిస్తున్న బ్రిజ్ మోహన్ రామ్ రాష్ట్ర రాజ్యాంగాధిపతిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మధ్య రాజ్యాంగపరమైన సమన్వయంలో గవర్నర్ పాత్ర ముఖ్యమైనది. ఈ నేపథ్యంలో ప్రధానితో జరిగిన సమావేశం రాజకీయ, పరిపాలనా వర్గాల దృష్టిని ఆకర్షించింది. దేశ ప్రధానితో వివిధ రాష్ట్రాల గవర్నర్లు సమావేశం కావడం ద్వారా రాష్ట్రాల పరిస్థితులు, పరిపాలనా అంశాలు, అభివృద్ధి సంబంధిత విషయాలపై అభిప్రాయాలు పంచుకునే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుత భేటీలో ఏ అంశాలపై చర్చ జరిగిందనే విషయాన్ని అధికారిక సమాచారం లేకుండా నిర్ధారించలేం. సమావేశానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెలువడాల్సి ఉంది. ఒడిశా గవర్నర్ కార్యాలయం వెల్లడించిన ఈ సమాచారం ప్రస్తుతం ప్రధానితో జరిగిన భేటీ వివరాలకే పరిమితమైంది. సమావేశం ఎప్పుడు జరిగింది, ఎంతసేపు కొనసాగింది, ఏయే అంశాలు చర్చకు వచ్చాయి వంటి వివరాలు తెలియాల్సి ఉంది. అధికారిక ప్రకటన వెలువడితేనే ఈ సమావేశం ఉద్దేశం, ప్రాధాన్యంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

పరిశుభ్ర హైదరాబాద్.. ట్రాఫిక్ రహిత నగరమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్, నవంబర్ 2 అక్షరం ప్రతినిధి:

: హైదరాబాద్‌ను పరిశుభ్రమైన నగరంగా, ట్రాఫిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకుండా చర్యలు తీసుకోవాలని, చెత్త సేకరణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మున్సిపల్ శాఖ అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతిరోజూ ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగర పరిశుభ్రత విషయంలో రాజీ పడకుండా ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించాలని పేర్కొన్నారు.నిర్మాణ వ్యర్థాల సేకరణ, తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. భవన నిర్మాణాల నుంచి వెలువడే వ్యర్థాలను రోడ్లపై, ఖాళీ స్థలాల్లో పడేయకుండా నిర్దిష్ట విధానంలో తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక ప్రాంతాల్లో చెత్త సేకరణను సమర్థంగా నిర్వహించేందుకు పారిశ్రామిక స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పారిశ్రామిక ప్రాంతాల్లోనూ పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. నగరంలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు, బహిరంగ ప్రదేశాలు నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.నగరంలో నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, పచ్చదనం పెంపు, తోటల సంరక్షణ వంటి అవసరాలకు మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని రేవంత్ రెడ్డి సూచించారు. నిర్మాణ రంగం, ఉద్యానవనాల నిర్వహణ, పార్కుల అభివృద్ధి కోసం తాగునీటిని వినియోగించడం వల్ల విలువైన తాగునీటి వనరులపై ఒత్తిడి పెరుగుతోందని పేర్కొన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా శుద్ధి చేసిన నీటిని వినియోగిస్తే తాగునీటిని ఆదా చేయవచ్చని అభిప్రాయపడ్డారు. జలమండలి తొలివిడతలో 19 మురుగునీటి శుద్ధి కేంద్రాల నుంచి 28 హరిత జల ట్యాంకర్ల ద్వారా సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ఈ సేవలను మరింత విస్తృతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మహానగర పాలక సంస్థతో పాటు సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోనూ శుద్ధి చేసిన నీటి సరఫరాను విస్తరించాలని ముఖ్యమంత్రి సూచించారు. హరిత జల ట్యాంకర్ల సేవలపై నిర్మాణ సంస్థలు, పార్కుల నిర్వహణ సంస్థలు, ఇతర అవసరాలకు నీటిని వినియోగించే వారికి అవగాహన కల్పించాలన్నారు. శుద్ధి చేసిన నీరు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో తాగునీటిని అనవసరంగా వినియోగించకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా ఒకవైపు తాగునీటి ఆదా, మరోవైపు మురుగునీటి పునర్వినియోగం సాధ్యమవుతుందని తెలిపారు. నగరాన్ని పచ్చదనంతో నింపేందుకు చేపట్టే కార్యక్రమాల్లోనూ ఈ నీటిని సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

మొదటిపేజీ తరువాయి

అమిత్ షా సభతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదు!

తెలంగాణ ప్రజలు చౌకబారు ప్రసంగాలు వినడానికి సిద్ధంగా లేరని, తమకు రావాల్సిన హక్కులు, నిధులు, అభివృద్ధి, ఉద్యోగాలు, రైతుల సంక్షేమంపై కేంద్రం ఏం చేస్తుందో తెలుసుకోవాలనుకుంటున్నారని పేర్కొన్నారు.తెలంగాణపై బీజేపీ చేస్తున్న ఆరోపణలను మహేష్‌కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ రాజకీయాలు సాగవని, వచ్చే ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న ఎనిమిది స్థానాలను కూడా నిలబెట్టుకోవడం కష్టమని వ్యాఖ్యానించారు. కేంద్రం రాజకీయ వివక్షతో రాష్ట్రానికి నిధులు విడుదల చేయకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో నీతివంతమైన పాలన కొనసాగుతోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.తెలంగాణ విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో అమిత్ షా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల్లో ఎన్ని విడుదల చేశారని ప్రశ్నించారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ హామీల పరిస్థితి ఏమిటని నిలదీశారు. తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించే విషయంలో కేంద్రం వైఖరేంటో వెల్లడించాలని కోరారు. రాష్ట్రానికి రావాల్సిన పన్నుల వాటా, కేంద్ర గ్రాంట్ల విషయంలో న్యాయం చేశారా అని ప్రశ్నించారు. ఈ అంశాలపై సమాధానం చెప్పకుండా హైదరాబాద్‌లో సభలు నిర్వహించడం వల్ల ప్రయోజనం ఏమిటని అన్నారు.

మద్నూర్‌లో సమీకృత హాస్టళ్ల ఏర్పాటు చేయాలి

- బాలురకు, బాలికలకు ప్రత్యేక వసతి గృహాలు మంజూరు చేయాలని ప్రజల డిమాండ్

- రవాణా సౌకర్యాల లేమితో ఉన్నత విద్యకు దూరమవుతున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులు

- ఎమ్మెల్యే కాంతారావు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి

మద్నూర్ / నవంబర్ 02 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండల కేంద్రంలో ఇంటర్, డిగ్రీ విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం సమీకృత హాస్టళ్లను ఏర్పాటు చేయాలనే డిమాండ్ రోజురోజుకూ బలపడుతోంది. బాలురకు, బాలికలకు వేర్వేరుగా ప్రభుత్వ వసతి గృహాలను మంజూరు చేసి గ్రామీణ ప్రాంత పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాలని మద్నూర్, డోంగ్లీ, జుక్కల్ మండలాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

విద్యా సంస్థలు ఉన్నా.. వసతి సౌకర్యాలు కరువు!

మద్నూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు అందుబాటులో ఉండటంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఇక్కడికి వస్తున్నారు. అయితే కళాశాలలు ఉన్నప్పటికీ విద్యార్థులు ఉండటానికి ప్రభుత్వ హాస్టల్ సౌకర్యం లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ముఖ్యంగా దూర గ్రామాల నుంచి వచ్చే బాలికలు, బాలురు ప్రతిరోజూ రాకపోకలు సాగించలేక చదువును మధ్యలోనే ఆపివేయాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బస్సు సౌకర్యాలు లేక విద్యార్థులకు ఇబ్బందులు

మద్నూర్, డోంగ్లీ, జుక్కల్ మండలాల్లోని అనేక గ్రామాల నుంచి మద్నూర్ కళాశాలలకు వచ్చే విద్యార్థులకు సరైన బస్సు సౌకర్యాలు లేకపోవడం మరో ప్రధాన సమస్యగా ఉంది. సమయానికి బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రతిరోజూ కళాశాలకు చేరుకోవడం కష్టంగా మారుతోంది. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రైవేటు వాహనాల ఖర్చులు భరించలేక చదువుకు దూరమవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్న విద్యార్థులు

మద్నూర్‌లో హాస్టల్ సౌకర్యం లేకపోవడంతో ఉన్నత చదువులు కొనసాగించాలనే ఆసక్తి ఉన్న కొందరు విద్యార్థులు తప్పనిసరి పరిస్థితుల్లో బాన్సువాడ, బోధన్, నిజామాబాద్, కామారెడ్డి వంటి పట్టణాలకు వెళ్లి అక్కడి వసతి గృహాల్లో అడ్మిషన్లు పొందుతున్నారు. దీంతో పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడటమే కాకుండా విద్యార్థులు తమ కుటుంబాలకు దూరంగా ఉండాల్సి వస్తోంది.



ఎమ్మెల్యే కాంతారావు చొరవ తీసుకోవాలి

విద్యాపరంగా వెనుకబడిన మద్నూర్, డోంగ్లీ, జుక్కల్ మండలాల విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేయడానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మద్నూర్ కేంద్రంలో బాలురకు ఒకటి, బాలికలకు మరొకటి చొప్పున రెండు సమీకృత హాస్టళ్లను మంజూరు చేయించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

హాస్టళ్లు ఏర్పాటైతే విద్యా అభివృద్ధికి బాటలు

మద్నూర్ కేంద్రంలో ఇంటర్, డిగ్రీ విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టళ్లు ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాల పిల్లలకు ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం లభిస్తుంది. బాలికలకు ప్రత్యేక వసతి గృహం ఏర్పాటు చేయడం ద్వారా వారి భద్రతకు, విద్య కొనసాగింపునకు భరోసా కలుగుతుంది.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అవసరమైన భవనాలు, వసతి, భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు, భద్రత వంటి మౌలిక సదుపాయాలతో హాస్టళ్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. చదువుకోవాలనే ఆసక్తి ఉన్నా వసతి, రవాణా సౌకర్యాలు లేక ఏ ఒక్క విద్యార్థి కూడా ఉన్నత విద్యకు దూరం కాకూడదని, మద్నూర్ కేంద్రంలో సమీకృత బాలుర, బాలికల హాస్టళ్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని మద్నూర్, డోంగ్లీ, జుక్కల్ మండలాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లా సబ్ జూనియర్ బాలుర కబడ్డీ జట్టు ఎంపిక

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)నవంబరు 02

: స్టేషన్ ఘనాపూర్ శ్రీవాణి గురుకులంలో జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4న (బుధవారం) జిల్లా సబ్ జూనియర్ బాలుర కబడ్డీ జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు వై.కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం వారు మాట్లాడుతూ ఎంపికయిన జిల్లా జట్టు సభ్యులు వికారాబాద్ జిల్లా యానపల్లి సాకేత్ నగర్ లోని గౌలికర్ నార్సింగ్ ఫం క్షన్ హాల్లో ఈ నెల 12 నుండి 14 వరకు నిర్వహించే సబ్ జూనియర్ బాలుర అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. బాలురు బరువు 60 కేజీల లోపు 16 సంవత్సరాల లోపు అంటే 13 డిసెంబరు 2010 తర్వాత జన్మించిన వారై ఉండాలని, ఆధార్ కార్డుతో పాటు జనన ధృవీకరణ పత్రం తీసుకరావాలని, ఇతర వివరాలకు 8328211430, 9010255898 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

చిన్న శక్కర్గాలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

గ్రామస్థులకు అన్నదానం నిర్వహించిన ఎంఆర్వీఎస్ నియోజకవర్గ నాయకుడు సూర్యవంశీ యాదరావ్

మద్నూర్ / నవంబర్ 02 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండలం చిన్న శక్కర్గ గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని సోమవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన ఎంఆర్వీఎస్ నియోజకవర్గ నాయకుడు సూర్యవంశీ యాదరావు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి ఆలయం వద్ద గ్రామస్థులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సూర్యవంశీ యాదరావు మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానం కలిగిన మహనీయుడని, రామాయణ మహాకావ్యాన్ని రచించి సమాజానికి ధర్మం, సత్యం, నీతి, మానవతా విలువలను. అందించారని తెలిపారు. వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.మహర్షి జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమాజంలో ఐక్యత, సమానత్వం, సేవాభావం పెంపొందించుకోవాలని గ్రామస్థులకు సూచించారు. పండుగలు, జయంతి వేడుకలు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా పేదలకు సహాయం చేయడం, అన్నదానం వంటి సేవా కార్యక్రమాల ద్వారా సార్థకత పొందాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు అన్నదానం చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వాల్మీకి మహర్షి జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు, వాల్మీకి మహర్షి అభిమానులు, జుక్కల్ నియోజకవర్గం ఎమర్పియస్ నాయకుడు సూర్యవంశీ యాదరావ్, విజయ్ గోజెగావ్, మాజీ సర్పంచులు గంగారాం,మాజీ సర్పంచ్ గఫ్ఫార్, రాములు మల్లప్పార్, దొండిబా మల్లప్పార్,, వెంకట్ కాలే సోనాల, గ్రామస్థులు పాల్గొన్నారు.పాల్గొన్నారు.



మధిరలో బాలికపై లైంగిక దాడి కేసు నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేల జరిమానా

ఖమ్మం/మధిర నవంబర్ 2 (అక్షరం న్యూస్)

ఖమ్మం : మధిర పట్టణంలో కలకలం రేపిన బాలికపై లైంగిక దాడి కేసులో న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది.నేరం రుజువు కావడంతో నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 10 వేల జరిమానా విధిస్తూ ఖమ్మం రెండో ఫాస్ట్‌ట్రాక్ (పోక్సో) కోర్టు న్యాయమూర్తి డాక్టర్ పుల్లభట్ల పొగడ కృష్ణ అర్జున్ సోమవారం తీర్పునిచ్చారు.మధిర పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసిన ఈ ఘటనకు సంబంధించి క్రైమ్ నంబర్ 87/2025 కింద కేసు నమోదైంది.మధిర పట్టణానికి చెందిన గడ్డాల అరవింద్ అలియాస్ చిన్ని (35) బాలికపై ఈ అఘాయిత్యానికి పాల్పడగా, పోలీసులు తక్షణమే స్పందించి ఇతనిపై బీఎన్ఎస్ సెక్షన్ 65(2), పోక్సో చట్టం 2012లోని సెక్షన్ 5 ఆర్/ డబ్ల్యూ 6 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ దర్యాప్తును రూత్విక్ సాయి (ఐపీఎస్),ఏసీపీ రహేమాన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి పక్కా సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించారు.కోర్టులో నేరం రుజువు చేయడంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. శరత్ కుమార్ రెడ్డి సమర్థవంతంగా వాదనలు వినిపించారు.ఈ కేసు దర్యాప్తు మరియు విచారణ ప్రక్రియలో భరోసా లీగల్ ఆఫీసర్ ఎం. ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ వై. నాగేశ్వరావు, లైజన్ అధికారులు ఎస్సై శ్రీకాంత్,ఆర్.నాగేశ్వరావు, హోంగార్డ్ అయూబ్ తమ వంతు సహకారం అందించారు. ప్రస్తుతం మధిర పట్టణ సీఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కోర్టు సమన్వయ బాధ్యతలను పకడ్బందీగా పర్యవేక్షించారు.చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే ఎంతటి వారికైనా చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని ఈ తీర్పు మరోసారి రుజువు చేసిందని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.

32వ జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో పథకాలు సాధించిన బాల భారతి విద్యాలయం విద్యార్థులు

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 2 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలోని వర్తకసంఘ భవనంలో నవంబర్ 1- 2026ఆదివారం నిర్వహించిన 32వ జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో బాల భారతి విద్యాలయం విద్యార్థులు షేక్. సమీర్ మరియు సుధా. సాత్విక్ లు కటా విభాగంలో స్వర్ణ పథకాన్ని , పూల. రోహిత్ మరియు కోటగిరి .వేదార్యన్ వెండి పతకాన్ని, షేక్ అయాన్ రజత పథకాలను సాధించి ప్రతిభ చాటారు. విజేతలను కెఎస్ ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ , డైరెక్టర్ కోటగిరి శ్రావణి ,ప్రిన్సిపల్ తాళ్లూరి రామారావు , ఇంచార్జ్ మేకల శ్రీనివాసరావు , కరాటే కోచ్ షేక్ షకీరా అభినందించారు.



గోపన్‌పల్లి బస్తీ దావఖానాలో నర్సులు కొడతా అవస్థలు పడుతున్న రోగులు

ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చిన రాగం హరిశంకర్ ప్రసాద్

శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి:

నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి వీకర్ సెక్షన్‌లో ఉన్న బస్తీ దవాఖానాలో వైద్యులు, నర్సులు అందుబాటులో లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని రాజు ముదిరాజ్, రాజు నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన రాగం హరి శంకర్ యాదవ్ బస్తీ దవాఖానాను సందర్శించి, అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సంబంధిత ఎం.ఓ తో ఫోన్‌లో మాట్లాడి, బస్తీ దవాఖానాకు వైద్యులు, నర్సులను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించి, గోపన్‌పల్లి బస్తీ దవాఖానాలో వెంటనే వైద్యులు, నర్సులను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు ముదిరాజ్, రాణి,మల్లేష్ ముదిరాజ్,ములగిరి సత్యనారి,శ్రీకాంత్, తిరుపతమ్మ, సుశీల,లక్ష్మమ్మ,శివయ్య,అప్సర్, రమేశ్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు నిర్వహిస్తాం

టీయూసీఐ పెద్దపల్లి జిల్లా నూతన అధ్యక్షుడిగా ఆడెపు శంకర్, ప్రధాన కార్యదర్శిగా గూడూరి వైకుంఠం ఎన్నిక

జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :



ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా ఆడెపు శంకర్, ప్రధాన కార్యదర్శిగా గూడూరి వైకుంఠం ఎన్నికయ్యారు. టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు కే. సూర్యం, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎల్. పద్మ నూతన కమిటీని ప్రకటించారు. నూతన కమిటీ ఇతర పదవుల్లో ఉపాధ్యక్షుడిగా గొల్లపెల్లి చంద్రయ్య, సహాయ కార్యదర్శిగా ఈసంపల్లి రాజేందర్, కోశాధికారిగా ఎనకాల రాజేశ్వర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మార్త రామన్న, మాటేటి పోషం, కలువల రాయమల్లు, ధర్మాజీ నరసయ్య, తూల శంకర్, దొంతుల హనుమయ్య ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని పారిశ్రామిక, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, సింగరేణి తదితర పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో పాటు నిర్మాణ రంగం, ఇతర అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం టీయూసీఐ ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కార్మికులంతా సంఘటితమై తమ హక్కుల సాధన కోసం విప్లవ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఐక్యంగా ఉద్యమించాలని నూతన కమిటీ నాయకులు పిలుపునిచ్చారు.

ఢిల్లీలో ముఖ్య నేతలను కలిసిన నాగాసీతారాములు యాదవ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం నవంబర్ 2 (అక్షరం న్యూస్)

ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఆదివారం ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓట్ బచావో -- దేశ్ బచావో' భారీ బహిరంగ సభలో కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు యాదవ్ పాల్గొన్నారు.తెలంగాణ నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన సభకు హాజరయ్యారు.అనంతరం సోమవారం సీడబ్ల్యూసీ నేత గిడుగు రుద్రరాజు, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగాసీతారాములు యాదవ్ మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఇండియా కూటమి చేపట్టిన పోరాటంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ వేదికగా ఇండియా కూటమి అగ్రనేతలు ప్రజాస్వామ్య పరిరక్షణపై ఇచ్చిన సందేశాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.





ఢిల్లీలో 'ఓట్ బచావో -- దేశ్ బచావో' సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కాంతారావు

సభ అనంతరం హైదరాబాద్‌కు చేరుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్

మద్నూర్ / నవంబర్ 02 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

దేశ రాజధాని ఢిల్లీలో నవంబర్ 1న రాంలీలా మైదానంలో నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' భారీ బహిరంగ సభలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత వంటి అంశాలపై నిర్వహించిన ఈ సభకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సభలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుతో పాటు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ కూడా పాల్గొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడం, ప్రజల ఓటు హక్కును కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సభలో నాయకులు పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన సభ అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ నవంబర్ 2న ఢిల్లీ నుంచి విమానంలో బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకున్నారు. విమానాశ్రయంలో వారు సంప్రదాయ దుస్తుల్లో కనిపించారు. ఈ సభలో పాల్గొనడం ద్వారా జాతీయ స్థాయిలో ప్రజాస్వామ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గం, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు భాగస్వాములయ్యారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకున్న నాయకులకు పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు.



మున్నూరుకాపు వనసమరాధన ను జయప్రదం చేయండి

ఈనెల 15న జరిగే వనసమరాధన కు తరలిరండి

సన్నాహక సమావేశంలో మున్నూరుకాపు సంఘం నేతల పిలుపు

ఖమ్మం/ స్టాప్ రిపోర్టర్ నవంబర్ 2 (అక్షరం న్యూస్)

మున్నూరుకాపుల ఐక్యతను,ఆత్మబలాన్ని చాటి చెప్పేందుకు ఖమ్మంలో ఈనెల 15న నిర్వహించనున్నవనసమరాధన ను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పలువురు సంఘం నేతలు పిలుపునిచ్చారు.ఖమ్మంలో బుర్హాన్ పురంలోని ఎంపీ వద్దిరాజు క్యాంపు కార్యాలయంలో సంఘము జిల్లా అధ్యక్షులు శీలం శెట్టి వీరభద్రం అధ్యక్షతన సోమవారం సాయంత్రం జరిగిన సన్నాహక సమావేశంలో పలువురు నేతలు మాట్లాడారు.ఖమ్మం అల్లిపురం రోడ్డులోనిచెరుకూరి మామిడితోటలో జరిగనున్న ఈవనసమరాధన మున్నురుకాపు ల ఐక్యత,ఆత్మవిశ్వాసం నింపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.అలాగే మనలో ఎన్ని రాజకీయా అభిప్రాయాలు ఉన్న సంఘం విషయానికి వచ్చేసరికి మనమంతా ఒక్కటిగా నిలబడాలని సామాజిక బంధం ఒక్కటే కావాలని పిలుపునిచ్చారు. మన సమాజానికి జనాభా ప్రతీపాదికన విద్య,ఉద్యోగాలు రాజకీయాలు,నామినేటెడ్ పోస్టుల్లో తగిన అవకాశాలు కల్పించాలనే డిమాండ్ ను ఈసమరాధనలో చర్చించాలని కోరారు.ఈ సన్నాహక సమావేశంలో మున్నురుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,గౌరవ అధ్యక్షులు కొత్తా సీతారాములు,మాజీ అధ్యక్షులు పార నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేందర్,మెంతుల శ్రీశైలం, పొదిలా రవికుమార్,మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పగడాల మంజుల,మున్నురుకాపు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి హన్మంతరావు, మలిశెట్టి వెంకటేశ్వర్లు,తోట రమేష్,మడూరి పూర్ణచందర్ రావు,పార ఉదయ్,తోట వీరభద్రం,మాటేటి నాగేశ్వరరావు, కొల్లపాక రమాదేవి,పసుపులేటి నాసరయ్య,కేదాసు నర్సయ్య,మాడిశెట్టి వెంకటేశ్వరరావు, ఆళ్ల కృష్ణ,మేకల శ్రీనివాసరావు, మేకల నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి మాజీ ఉద్యోగుల కోసం జీవన్ ప్రమాణ్ క్యాంప్

మంచిర్యాల జిల్లా/ మందమర్రి, నవంబర్ 2/ అక్షర న్యూస్ -:

?సింగరేణి మాజీ ఉద్యోగుల కోసం 'జీవన్ ప్రమాణ్' (డి.ఎల్.సి) ప్రత్యేక రెన్యూవల్ క్యాంప్ ను ప్రారంభించారు. సింగరేణి యాజమాన్యం మరియు సీఎంపీఎఫ్ సంయుక్తంగా జీవన్ ప్రమాణ్' డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ పునరుద్ధరణ మరియు అవగాహన ప్రత్యేక క్యాంపును ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఆదేశానుసారముగా సోమవారం సి.ఈ.ఆర్ క్లబ్ లో ఘనంగా ప్రారంభించారు. ?ఈ కార్యక్రమానికి డి.జి.ఎం (పర్సనల్) సిహెచ్. అశోక్, సీఎంపీఎఫ్ కమిషనర్ గోవర్ధన్, మరియు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై క్యాంపును ప్రారంభించారు. ?ఈ సందర్భంగా సీఎంపీఎఫ్ కమిషనర్ గోవర్ధన్ మాట్లాడుతూ మాజీ ఉద్యోగులందరూ తమ జీవన్ ప్రమాణ్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్‌లో సులభంగా పునరుద్ధరించుకోవడానికి ఈ ప్రత్యేక క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు. పెన్షనర్లు ఎవరూ సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. సీఎంపీఎఫ్ ఆఫీస్ నుంచి ఎలాంటి ఓటీపీ మెసేజ్‌లు కానీ, వాయిస్ కాల్స్ కానీ రావని స్పష్టం చేశారు. మొదటి రోజు వచ్చిన పెన్షనర్లకు గోదావరిఖని సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది మరియు ఏటిబి సెల్ (మందమర్రి) సిబ్బంది ఆన్‌లైన్‌లో 185 డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను రెన్యూవల్ చేసి ఇచ్చారు. ?ఈ ప్రత్యేక క్యాంప్ రేపు (మంగళవారం) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సి.ఈ.ఆర్ క్లబ్‌లో ముగుస్తుందని అధికారులు తెలిపారు. రేపు క్యాంపుకు వచ్చే పెన్షనర్లు తప్పనిసరిగా క్రింది పత్రాల జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలని కోరారు.?పి.పి.ఓ కాపీ, ?ఆధార్ కార్డ్,?బ్యాంక్ పాస్ బుక్, ?పాన్ కార్డ్ ?ఆధార్‌తో లింక్ అయి ఉన్న మొబైల్ ఫోన్ (ఆక్టివ్‌లో ఉన్న నంబర్) ను అందజేయాలన్నారు.?ఈ కార్యక్రమంలో సీనియర్ పి.ఓ (ఏటిబి సెల్) సత్యనారాయణ, జి.ఎం ఆఫీస్ ఏటిబి సెల్ సిబ్బంది మరియు సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



టిడిపి అందుగులపేట గ్రామ కమిటీ ఎన్నిక

మంచిర్యాల జిల్లా/ మందమర్రి, నవంబర్ 2/ అక్షరం న్యూస్ -:

తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు చెన్నూర్ ఇంచార్జ్ బి.సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం మందమర్రి అందుగులపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీనీ ఏర్పాటు చేసినట్లు పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్ తెలిపారు. కమిటీ సభ్యులుగా దుర్గం సుధాకర్, ఉప్పరి అశ్విక్, దుర్గమ్ వెంకటేష్, దుర్గం సాయికుమార్, జముల, తాళ్లపల్లి కమల, ఉప్పరి రజిత, దుర్గం లక్ష్మి లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి నీళ్లు నిధులునియామకలని నాలుగు కోట్ల ప్రజలను వంచించిందని ఆన్నారు. తెలంగాణను ఆర్థిక దోపిడీ చేసి వందల ఎకరాల భూములు వేల కోట్ల రూపాయలు సంపాదించుకొని తెలంగాణలో పనిచేసిన ప్రతి.బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు ఫామ్ హౌస్ లు కట్టుకొని వారే అభివృద్ధి చెందారు గానీ తెలంగాణ సమాజంలో ఏ ఒక్కరికి కూడా న్యాయం జరగలేదన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అని చెప్పి ఒక ఫ్రీ బస్సు తప్ప మిగతావన్నీ పేద ప్రజలకు అందడం లేదని విమర్శించారు. గతంలో అభివృద్ధి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని రానున్న రోజుల్లో ఈ దోపిడి పార్టీలను అడ్డుకొని ప్రజల పక్షాన ఉండే పార్టీలను ఓటు ద్వారా ఎన్నుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు ఎండి షరీఫ, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు జూపాక సంధ్య, నాయకురాళ్ళు బొంగరాల రమ్య, కిరణ్, రమేష్, స్వప్న, జ్యోతి లు పాల్గొన్నారు.



కొమిర గ్రామంలో నేత్రదాత భారతమ్మకు ఘనంగా సంస్మరణ సభ

మరణానంతరం నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచిన భారతమ్మ

ఓదెల నవంబర్ 02అక్షరం న్యూస్

ఓదెల. మండలంలోనికొమిర గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన శ్రీమంతుల భారతమ్మకు 11వ రోజు సందర్భంగా ఆమె స్వగృహంలో సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంస్మరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా భారతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరణానంతరం నేత్రదానం చేసి ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు మార్గం సుగమం చేసిన భారతమ్మ సేవలను పలువురు కొనియాడారు. ఆమె భౌతికంగా మన మధ్య లేకపోయినా, నేత్రదానం ద్వారా మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపడం గొప్ప విషయమని పేర్కొన్నారు.నేత్రదానం అనేది మరణించిన తర్వాత కూడా మరొకరికి చూపును అందించే మహత్తరమైన సేవ అని, ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు పిలుపునిచ్చారు.భారతమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆమె చేసిన నేత్రదానం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని సభలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. అనంతరం సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదాత కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోదవరపు లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి నేత్రదాత వర్త శ్రీమంతుల వీరబ్రహ్మం కొడుకులు కోడళ్ళు యుగంధర్ రమణాచారి శ్రావణి అక్షిత కూతుర్లు శారదా మమతా ప్రభాకర్ రాజేష్ తో పాటు శ్రీమంతుల సదానందం క్యాతం మల్లేష్ రాజమౌళి నాగ వెళ్లి నిఖిల్ సదానందములు పాల్గొన్నారు



డాక్టరేట్ పొందిన సెక్యూరిటీ గార్డ్ కు ఘన సన్మానం

మంచిర్యాల జిల్లా/ మందమర్రి, నవంబర్ 2/ అక్షరం న్యూస్ -:

సింగరేణి మందమర్రి ఎస్ అండ్ పిసి డిపార్ట్ మెంట్ లో సీనియర్ సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్న కే.ఆర్.సంపత్ ను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి మరియు ఆఫీస్ సిబ్బంది సెక్యూరిటీ గార్డ్స్ మందమర్రి సెక్యూరిటీ ఆఫీసులో ఘనంగా సన్మానించినారు. ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సింగరేణిలో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తూనే జానపద రంగంలో మక్కువ చూపి జానపద నృత్యంలో సాధించిన విజయాలకు యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ కౌన్సిల్ (జర్మన్) ఫైన్ ఆర్ట్స్ (ఫోక్ డ్యాన్స్) లో తమిళనాడులోని పుదుచ్చేరిలో ఈ డాక్టరేట్ అందించారు. 2025 కోల్ ఇండియా కల్చరల్ పోటీలలో కూడా ఫోక్ డాన్స్ లో గోల్డ్ మెడల్ సాధించడం విశేషమన్నారు. ఇలాంటి విజయాలు ఇంకా ఎన్నో సాధించాలని ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి అభినందించినారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్ మద్దెల శంకర్, జూనియర్ ఇన్స్పెక్టర్స్ ఓదెలు, సంజయ్ కుమార్ దాస్, ఐఎన్టియుసి కేంద్ర కమిటీ సభ్యులు జగన్నాథ చారి, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ పారుపెల్లి సంజీవ్, ఆఫీసు సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది మరియు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



ఆలయాల నిర్మాణం కోసం "గుడి వంశీ "రూ.3 లక్షల విరాళం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)నవంబరు 02:

మండలంలోని మాదారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ, దుర్గమ్మ, పోచమ్మ తల్లి ఆలయాల నిర్మాణం కోసం ఆలయాల నిర్మాణ కమిటీ సభ్యులు హైదరాబాద్ లో నివాసముంటున్న జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, ఇదే గ్రామానికి చెందిన గుడి వంశీధర్ రెడ్డి వద్దకు సోమవారం వెళ్లగా, రూ.3 లక్షల విరాళం అందజేశారు. కార్యక్రమంలో మాదారం ఉప సర్పంచ్ బాల్నే శ్రీనివాస్, ఆలయాల నిర్మాణ కమిటీసభ్యులు ఆరూరి మల్లేష్, గుడి రాంరెడ్డి, ముప్పిడి సాంబ. బాల్నే గట్టుమల్లయ్య, రేసు కుమార్. అశోక్, పరుశరాం, బోయిని శ్రీధర్ రెడ్డి, బిక్షపతి, ఉమ్మ గోని రాజేష్, ఆరూరి యాకయ్య, ప్రేమకుమార్, కల్లెపు దర్గాస్వామి పాల్గొన్నారు.



యాసంగిలో వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/ నవంబర్ 02/అక్షరం న్యూస్:-

యాసంగి సీజన్‌లో వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులకు వ్యవసాయ శాఖ ఏఈఓసూచించారు. మండలంలోని కొప్పూరు గ్రామంలో సోమవారం ఉపాధి హామీ కూలీల వద్ద రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏఈఓ క్రైసోలైట్‌మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో మినుము, పెసర, బొబ్బర్లు, వేరుశనగ వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. రైతులు తమ వద్ద అందుబాటులో ఉన్న విద్యుత్, నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఏఈఓ క్రైసోలైట్ రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, రైతులు పాల్గొన్నారు.



రాహుల్ గాంధీ సభకు గైర్హాజరైన ప్రజాప్రతినిధులపై చర్యలు వద్దు

మంత్రి శ్రీధర్‌బాబుకు ఎంపీ గడ్డం వంశీకృష్ణ విజ్ఞప్తి

జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 2 పెద్దపల్లి

జిల్లా అక్షరం న్యూస్ :

ఢిల్లీలో నవంబర్ 1న రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాహుల్ గాంధీ బహిరంగ సభకు హాజరుకాలేకపోయిన తెలంగాణ ప్రజాప్రతినిధులపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవద్దని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నవంబర్ 2న ఆయన మంత్రికి లేఖ రాశారు.రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చూడాలనే దృఢ సంకల్పంతో, బీజేపీ ఓటు చోరీ కుట్రలకు వ్యతిరేకంగా ఢిల్లీలో నిర్వహించిన రాంలీలా మైదాన సభ చారిత్రాత్మక విజయవంతమైందని ఎంపీ పేర్కొన్నారు. అయితే ఈ ముఖ్యమైన సభకు మంత్రి శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ హాజరుకాకపోవడం తనకు ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. పార్టీ పట్ల విశ్వాసాన్ని, మతపరమైన కార్యక్రమాలను, ఇతర ప్రజా కార్యక్రమాలను తాను పూర్తిగా గౌరవిస్తానని, అయితే పార్టీకి అత్యంత కీలకమైన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని లేఖలో పేర్కొన్నారు. స్థానికంగా నిర్వహించే కార్యక్రమాలతో పాటు పార్టీ జాతీయ స్థాయిలో నిర్వహించే ముఖ్యమైన కార్యక్రమాల్లోనూ ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో ప్రజాప్రతినిధులు చేస్తున్న కృషిని ఎంపీ ప్రశంసించారు. స్థానికంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ, పార్టీ జాతీయ నాయకత్వం పిలుపునిచ్చిన కార్యక్రమాలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులపై కేవలం ఒక సభకు హాజరుకాలేదనే కారణంతో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం సరికాదని వంశీకృష్ణ అభిప్రాయపడ్డారు. మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు విజయరమణారావు, రాజ్ ఠాకూర్‌లపై ఎలాంటి సస్పెన్షన్ చర్యలు తీసుకోకుండా, వారి వివరణను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.మంత్రిగా, ఎమ్మెల్యేలుగా ప్రజలకు సేవలందిస్తున్న నాయకుల మధ్య సమన్వయం, ఐక్యత అవసరమని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎంపీ తన లేఖలో విజ్ఞప్తి చేశారు. అయితే ఈ రెండు నియోజకవర్గాలలో అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ఫోటో గాని ఆహ్వానం గాని జరగడం లేదు. ఎంపీ ఈ ప్రాంతంలో పర్యటించిన ఈ ఎమ్మెల్యేలు హాజరు కావడం లేదు. సొంత పార్టీలో ఉన్న పార్లమెంట్ సభ్యుడు



ఒంటరిగానే తిరుగుతున్నారు. ఈ సమయంలో ఈ లేఖ రాయడం చర్చనీ అంశంగా మారింది.

కోతుల బెడదతో కొప్పూరు గ్రామస్తుల బెంబేలు!

- ఇళ్లలోకి చొరబడి హల్‌చల్.. బయటకు రావాలంటేనే భయం..
- చిన్నపిల్లలను బయటకు పంపాలంటే జంకుతున్న తల్లిదండ్రులు

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి నవంబర్ 02/అక్షకం న్యూస్:-

మండలంలోని కొప్పూర్ గ్రామంలో కోతుల బెడద రోజురోజుకూ పెరిగిపోతోంది. గుంపులు గుంపులుగా గ్రామంలో సంచరిస్తూ ఇళ్లలోకి చొరబడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోతుల ఆగడాలతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.ఇళ్లలోకి గుంపులుగా ప్రవేశిస్తున్న కోతులు ఆహార పదార్థాలను చిందరవందర చేస్తూ. ఇంట్లోని వస్తువులను చెల్లాచెదురు చేస్తున్నాయి. కోతులు ఎప్పుడు ఎటువైపు నుంచి వస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా చిన్నపిల్లలు ఇంటి బయటకు వెళ్లాలన్నా తల్లిదండ్రులు భయపడుతున్నారు. కోతుల దాడి చేస్తాయేమోనన్న ఆందోళనతో పిల్లలను ఒంటరిగా బయటకు పంపేందుకు జంకుతున్నారు.గ్రామంలో ఎక్కడ చూసినా కోతుల గుంపులే కనిపిస్తుండటంతో ప్రజలు ప్రశాంతంగా జీవించలేని పరిస్థితి ఏర్పడింది. రోజువారీ పనుల కోసం బయటకు వెళ్లే వారు సైతం అప్రమత్తంగా ఉండాల్సి వస్తోంది.కోతుల బెడద నుంచి గ్రామ ప్రజలకు విముక్తి కల్పించేలా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కోతులను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టి, ప్రజలకు ముఖ్యంగా చిన్నపిల్లలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కొప్పూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ప్రజావాణిలో ప్రజాదరణ కరువు!

సోమవారం ఒక్కటే దరఖాస్తు..

రోజురోజుకూ తగ్గుతున్న ఫిర్యాదులు

ఓదెల/ సెప్టెంబర్ 02 (అక్షరం న్యూస్)

ఓదెల: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఓదెల మండలంలో ప్రజాదరణ కరువవుతోంది. ఒకప్పుడు వివిధ సమస్యలపై పెద్ద సంఖ్యలో ప్రజలు దరఖాస్తులు సమర్పించగా, ప్రస్తుతం ఆ సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. తాజాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కేవలం ఒక్క దరఖాస్తు మాత్రమే రావడం పరిస్థితికి అద్దం పడుతోంది.ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని వేదికగా భావించినప్పటికీ, ఇచ్చిన దరఖాస్తులకు సకాలంలో పరిష్కారం లభించడం లేదనే అసంతృప్తి ప్రజల్లో నెలకొన్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. దరఖాస్తులు సమర్పించినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోతున్నారు.ఈ నేపథ్యంలోనే ప్రజావాణిపై ప్రజలు ఆసక్తి కోల్పోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల నుంచి వినతులు స్వీకరించడమే కాకుండా వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందని పలువురు సూచిస్తున్నారు. ప్రజావాణిపై ప్రజల్లో నమ్మకం పెంచాలంటే గతంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార స్థితిని సమీక్షించడంతో పాటు, పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం కేవలం నామమాత్రంగానే మిగిలిపోయే పరిస్థితి ఏర్పడుతుందని అభిప్రాయపడుతున్నారు.



రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నూతన ఓట్ల నమోదు

శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి:

నల్లగండ్ల డివిజన్‌లోని గుల్మోహర్ పార్క్ లో డబుల్ బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్స్‌లో నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు నమోదు నూతన ఓట్ల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన పట్టభద్రుల నుంచి ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు దరఖాస్తులను స్వీకరించి, దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన వెంటనే వారికి అక్నాలెడ్జ్‌మెంట్ కాపీలను అందజేయడం జరిగింది. అదేవిధంగా, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఈ అపార్ట్‌మెంట్లలో నివసిస్తున్న వారికి ఓటు చిరునామా మార్పు చేయడంతో పాటు, అర్హులైన వారికి నూతన ఓట్ల నమోదు ప్రక్రియను కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషోర్, లక్ష్మీ నరసింహ, బొర్ర రాజు, లింగం, బాబు, ఎస్తేర్ రాణి, మంజు రాయుడు, శంకర్, దామోదర్, రామస్వామి, మహేష్, సాయి, విఠల్, రవికుమార్, అరుణ్, శ్రీకాంత్, నరేష్, లోకేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రబెల్లి సతీష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

బీఆర్ఎస్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్

శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి:

శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ గారి జన్మదినం సందర్భంగా నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, శ్రీకాంత్, అరుణ్, నరేష్, లోకేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



అశ్వారావుపేటలో పోలీసుల ప్రత్యేక తనిఖీలు

వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరిక

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / నవంబర్ 02 / అక్షరం న్యూస్

అశ్వారావుపేట పట్టణంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలు, కార్లు తదితర వాహనాలను తనిఖీ చేస్తూ వాహనదారుల వద్ద అవసరమైన ధ్రువపత్రాలను పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు.

హెల్మెట్ ధరించడం తప్పనిసరి..

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు.

నిబంధనల ఉల్లంఘనపై చర్యలు..

వాహనదారులు బాధ్యతగా వ్యవహరించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ దేవ్ సింగ్ హెచ్చరించారు.



నట్టల మందును పంపిణీని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)నవంబరు 02:

దూడలకు నట్టల మందు పంపిణీ చేసే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వల్లాల అశోక్ అన్నారు. మండలంలోని కోమల్లలో దూడలకు నట్టల మందు వేసే కార్యక్రమాన్ని సర్పంచ్ వల్లాల అశోక్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి అసిఫా, రైతులు పాల్గొన్నారు.



నూతన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు

కార్యక్రమం చేపట్టిన రాగం హరి శంకర్ యాదవ్

నల్లగండ్ల ప్రతినిధి:

నల్లగండ్ల డివిజన్‌లోని గుల్మోహర్ పార్క్ లో డబుల్ బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్స్‌లో నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు నమోదు నూతన ఓట్ల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన పట్టభద్రుల నుంచి ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు దరఖాస్తులను స్వీకరించి, దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన వెంటనే వారికి అక్నాలెడ్జ్‌మెంట్ కాపీలను అందజేయడం జరిగింది.అదేవిధంగా, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఈ అపార్ట్‌మెంట్లలో నివసిస్తున్న వారికి ఓటు చిరునామా మార్పు చేయడంతో పాటు, అర్హులైన వారికి నూతన ఓట్ల నమోదు ప్రక్రియను కూడా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిషోర్, లక్ష్మీ నరసింహ, బొర్ర రాజు, లింగం, బాబు, ఎస్తేర్ రాణి, మంజు రాయుడు, శంకర్, దామోదర్, రామస్వామి, మహేష్, సాయి, విఠల్, రవికుమార్, అరుణ్, శ్రీకాంత్, నరేష్, లోకేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్

పోలీసుల పనితీరు, స్టేషన్ నిర్వహణపై ఆరా..

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచన

ఓదెల/ సెప్టెంబర్ 02(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌ను పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన అంశాలను పరిశీలించారు.స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల పోలీసులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నేరాల నియంత్రణకు నిరంతర గస్తీ నిర్వహిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా భాగస్వాములు కావాలని ఏసీపీ కోరారు. పోలీస్ శాఖ లక్ష్యం ప్రజలకు రక్షణ కల్పించడం, బాధితులకు న్యాయం జరిగేలా చూడటమేనని పేర్కొన్నారు.ఈ ఆకస్మిక తనిఖీ సందర్భంగా సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు పోలీస్ స్టేషన్ ఎస్సై సనత్ రెడ్డి తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



2027 మార్చి 31 నాటికి కుష్టు రహిత భారత్ లక్ష్యం.

- కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించాలి - రాష్ట్ర పరిశీలకురాలు డాక్టర్ విజయనిర్మల...

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/

నవంబర్ 02/అక్షరం న్యూస్:-

మండలంలోని వంగర, భీమదేవరపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న కుష్ఠు వ్యాధి గుర్తింపు (ఎల్‌సీడీసీ) ఇంటింటి సర్వేను రాష్ట్ర పరిశీలకురాలు డాక్టర్ విజయనిర్మల, హనుమకొండ జిల్లా అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ మదన్మోహన్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజలకు నిర్వహిస్తున్న పరీక్షలు, సర్వే విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎల్‌సీడీసీ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకురాలు డాక్టర్ విజయనిర్మల మాట్లాడుతూ కుష్ఠు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే ఎలాంటి అంగవైకల్యం కలగకుండా నివారించవచ్చని తెలిపారు. వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి. అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి ఇంటినీ సందర్శించి అనుమానితులను గుర్తించాలని సూచించారు. హనుమకొండ జిల్లా అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ మదన్మోహన్ మాట్లాడుతూ 2027 మార్చి 31 నాటికి భారతదేశాన్ని కుష్ఠు వ్యాధి రహితంగా మార్చాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుష్ఠు వ్యాధి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. శరీరంపై రాగి రంగులో స్పర్శజ్ఞానం లేని మచ్చలు కనిపించినా ఇతర అనుమానిత లక్షణాలు ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్య కార్యకర్తలకు చూపించాలని



సూచించారు. ఆరోగ్య కార్యకర్తలు ఇంటికి వచ్చినప్పుడు తమకు ఉన్న అనుమానాలను తెలియజేయాలని అవసరమైతే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులను సంప్రదించి ఉచితంగా పరీక్షలు చేయించుకొని మందులు పొందాలని తెలిపారు.కుష్ఠు వ్యాధిని సకాలంలో గుర్తించి పూర్తిస్థాయిలో చికిత్స తీసుకుంటే అంగవైకల్యాన్ని నివారించవచ్చని వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించి కుష్ఠు రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీనా, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. శ్రీనివాస్, డిప్యూటీ పారామెడికల్ అధికారులు బి. దేవిసింగ్, ఎం. ఎల్లయ్య, ఎన్. రవీందర్, పీహెచ్‌ఎన్ వాణి, వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో దీక్షిత ప్రతిభ.. రాష్ట్రస్థాయికి ఎంపిక

డిస్కస్ త్రోలో జిల్లా స్థాయిలో సత్తా

ఈ నెల 10న హనుమకొండలో రాష్ట్రస్థాయి పోటీలు

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / నవంబర్ 02 / అక్షరం న్యూస్

:క్రీడారంగంలో అశ్వారావుపేటకు చెందిన విద్యార్థిని దీక్షిత ప్రతిభ చాటింది. కల్లూరు మినీ స్టేడియంలో గా+ఖీ× ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం--భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో అండర్-14 విభాగం డిస్కస్ త్రోలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది.

కఠిన శిక్షణతో విజయబాట..

తండ్రి, కోచ్ గుడిపల్లి ప్రవీణ్ కుమార్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందుతున్న దీక్షిత జిల్లా స్థాయిలో తన ప్రతిభను నిరూపించుకుంది. ఈ నెల 10న హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనుంది.

విద్యార్థినికి అభినందనల వెల్లువ..

రాష్ట్రస్థాయికి ఎంపికైన దీక్షితను ూ1 కిడ్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాబోయే పోటీల్లోనూ పతకం సాధించి అశ్వారావుపేటతో పాటు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



రఘునాథపల్లి ప్రజావాణిలో 11 దరఖాస్తులు

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)నవంబరు 02:

మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 11 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో ఎంపిడీవో కావ్య, ఆర్ ఐ శ్రీనివాస్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్,ఎఈ రాహుల్, సయ్యద్ అనన్, సీహెచ్ఓ రామ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



విప్లవోద్యమ అమరవీరుల ఆశయాల సాధనకు కృషి చేయాలి

కావడిగుండ్లలో అమరవీరుల సంస్మరణ సభ

ఎర్రజెండా ఆవిష్కరించి నివాళులర్పించిన నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / నవంబర్ 02 / అక్షరం న్యూస్

:అశ్వారావుపేట మండలం కావడిగుండ్ల గ్రామంలో కమ్యూనిస్టు విప్లవోద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ కంగాల కల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కెచ్చెల రంగారెడ్డి పాల్గొని కామ్రేడ్ చింతా ముత్తయ్య (పుల్లన్న) స్తూపం వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

త్యాగాలను స్మరించుకున్న నాయకులు..

ఈ సందర్భంగా కెచ్చెల రంగారెడ్డి, డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన విప్లవోద్యమంలో ఎందరో తమ ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరి లోయతో పాటు ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఉద్యమం కోసం ప్రాణత్యాగం చేసిన యోధుల సేవలను గుర్తుచేశారు.

ప్రజా ఉద్యమానికి అమరుల సేవలు చిరస్మరణీయం..

దేవులపల్లి వెంకటేశ్వరరావు, చంద్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి, చింతా ముత్తయ్య (పుల్లన్న), కోర్సా పోతప్ప (ధర్మన్న) తదితర నాయకులు, కార్యకర్తల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజల హక్కుల కోసం, ఉద్యమాల కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

పలువురు నాయకుల హాజరు..

ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం



బుచ్చిరాజు, కావడిగుండ్ల సర్పంచ్ బాడిస లక్ష్మణ్ రావు, గ్రామ నాయకులు కంగాల భూలక్ష్మి, కంగాల కన్నయ్య, వాసం పోతురాజు, సోడెం పౌల్ రాజు, కంగాల వెంకటేష్, జోడె కృష్ణ, తెల్లం సత్యం, ఈధర మోహన్ రావు, ఆకుల బాబురావు, ఆకుల రాంబాబు, ఆకుల రాజు, కొమరం లక్ష్మణ్ రావు, ఉపసర్పంచ్ మడకం మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నూతన ఓట్ల నమోదు

రాగం హరిశంకర్ యాదవ్

నల్లగండ్ల ప్రతినిధి

: నల్లగండ్ల డివిజన్‌లోని గుల్మోహర్ పార్క్ లో డబుల్ బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్స్‌లో నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు నమోదు నూతన ఓట్ల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన పట్టభద్రుల నుంచి ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు దరఖాస్తులను స్వీకరించి, దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన వెంటనే వారికి అక్నాలెడ్జ్‌మెంట్ కాపీలను అందజేయడం జరిగింది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఈ అపార్ట్‌మెంట్లలో నివసిస్తున్న వారికి ఓటు చిరునామా మార్పు చేయడంతో పాటు, అర్హులైన వారికి నూతన ఓట్ల నమోదు ప్రక్రియను కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషోర్, లక్ష్మీ నరసింహ, బొర్ర రాజు, లింగం, బాబు, ఎస్తేర్ రాణి, మంజు రాయుడు, శంకర్, దామోదర్, రామస్వామి, మహేష్, సాయి, విఠల్, రవికుమార్, అరుణ్, శ్రీకాంత్, నరేష్, లోకేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పత్తి ధరలు తగ్గించి రైతులను నష్టపరచొద్దు

- **రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి -- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్**



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 02/అక్షరం న్యూస్: జమ్మికుంట పత్తి మార్కెట్ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ సందర్శించి పత్తి కొనుగోళ్ల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో పత్తి ధరలు తగ్గడంపై రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత వారం రోజుల క్రితం క్వింటాల్ పత్తికి రూ.9 వేలకుపైగా ధర పలకగా, ప్రస్తుతం రూ.8 వేల నుంచి రూ.8,500 వరకు మాత్రమే ధర చెల్లించడం రైతులను తీవ్రంగా నష్టపరుస్తోందన్నారు. క్వింటాల్‌కు సుమారు రూ.వెయ్యి తగ్గడంతో పది క్వింటాళ్ల పత్తి తీసుకువచ్చే చిన్న రైతుకు రూ.10 వేల వరకు నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఉన్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులకు గిట్టుబాటు ధర లభించేలా మార్కెట్ అధికారులు చర్యలు తీసుకోవాలని మార్కెట్ కార్యదర్శిని కోరినట్లు తెలిపారు. సీసీఐ కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాల పేరుతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనివల్ల ప్రైవేటు వ్యాపారులు కూడా ధరలు తగ్గిస్తున్నారని రైతులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. మార్కెట్‌లో వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధరలు తగ్గిస్తున్నారనే ఆరోపణలు రైతుల నుంచి వస్తున్నాయని తెలిపారు. తాను స్వయంగా సుమారు పది వాహనాలను పరిశీలించగా క్వింటాల్‌కు సగటున రూ.8,500 నుంచి రూ.8,700 మధ్య ధర చెల్లిస్తున్నట్లు గుర్తించానన్నారు.రైతులు ఎంతో కష్టపడి పండించిన పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చిన తర్వాత ధర తగ్గించి కొనుగోలు చేయడం సరికాదన్నారు. రైతులకు న్యాయమైన ధర కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్‌తో పాటు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే వ్యవసాయ శాఖ కార్యదర్శికి కూడా లేఖ రాస్తానని వెల్లడించారు. రైతులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పత్తి కొనుగోళ్లలో పారదర్శకత పాటించాలని కోరారు.

జమ్మికుంట మార్కెట్‌కు 278 వాహనాల్లో పత్తి రాక

- **క్వింటాల్ గరిష్ఠ ధర రూ.8,800.. మోడల్ ధర రూ.8,600**



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 02/అక్షరం న్యూస్: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం పత్తి దిగుబడులు భారీగా వచ్చాయి. నవంబర్ 2న మార్కెట్‌కు మొత్తం 278 వాహనాల ద్వారా 2,038 క్వింటాళ్ల విడి పత్తి విక్రయానికి వచ్చింది.మార్కెట్‌లో పత్తి ధరలు గరిష్ఠంగా క్వింటాల్‌కు రూ.8,800, కనిష్ఠంగా రూ.8,300 పలకగా, మోడల్ ధర రూ.8,600గా నమోదైంది. పత్తి కొనుగోళ్లలో రైతులకు మెరుగైన ధర లభించేలా మార్కెట్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, మార్కెట్ కార్యదర్శి, వ్యాపారస్తులు, రైతులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడి మృతి.. అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన బీఎస్పీ నాయకులు



కరీంనగర్/హుజురాబాద్/నవంబర్ 02/అక్షరం న్యూస్: మండలంలోని కనుకులగిద్ది గ్రామానికి చెందిన చల్లూరి దుర్గాప్రసాద్ (29) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ అంబాల ప్రభాకర్ సోమవారం గ్రామానికి చేరుకుని దుర్గాప్రసాద్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాడె మోసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిన్న వయసులోనే దుర్గాప్రసాద్ మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.దుర్గాప్రసాద్ మృతితో కనుకులగిద్ది గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు కన్నీరుమున్నీరుగా విలపించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు మారుపల్లి మొగిలయ్య, అంబాల శ్రీరామ్, అంబాల సాయిలు, అంబాల చంద్రయ్య, గంగారపు తిరుపతి, రామ్మూర్తి, రమేష్, రవి, గోపి సురేష్, గోపి, ఇనుగాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

30వ వార్డులో సమస్యల పరిష్కారానికి మున్సిపల్ చైర్‌పర్సన్ స్పెషల్ డ్రైవ్

- **ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పర్యటన**



కరీంనగర్/ హుజురాబాద్/ నవంబర్ 02/అక్షరం న్యూస్:

హుజురాబాద్ పట్టణంలోని 30వ వార్డులో నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు సూచించారు.వార్డులో పారిశుధ్యం, హరితహారం, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఏఈ నరేష్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీకాంత్, ఆర్ఐ శ్రీకాంత్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ వినయ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వినయ్, మున్సిపల్ సిబ్బంది వేణు, వార్డు ఆఫీసర్ అశోక్, జవాన్లు అనిల్, రాజు, సిబ్బంది శ్రీధర్, వీరస్వామి, భిక్షపతి, హరితహారం సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలి

- **అధికారులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశం**



జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పోచమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. దేవాలయ స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ఆలయ ప్రస్తుత పరిస్థితిని, పునర్నిర్మాణానికి సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. స్థానిక ప్రజల విశ్వాసానికి, ఆధ్యాత్మిక భావాలకు ప్రతీకగా నిలిచిన పోచమ్మ తల్లి దేవాలయాన్ని అన్ని హంగులతో పునర్నిర్మించేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.పునర్నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ తిప్పరపు మానస, ఇతర కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

గాంధీ చౌరస్తాలో ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ జన్మదిన వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 02/అక్షరం న్యూస్: పట్టణంలోని గాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను సలీం పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సలీం పాషా మాట్లాడుతూ.. బల్మూరి వెంకట్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్థిదారుల సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, విజయకుమార్, రంజిత్ రెడ్డి, సుమన్, సదానందం, ప్రభుదాస్, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గంగారం మండలంలో ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన



గంగారం మండలంలోని గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన కల్పిస్తున్న నాయకులు

మహబూబాబాద్ జిల్లా / గంగారం /నవంబర్ 2(అక్షరం న్యూస్) మహబూబాబాద్ జిల్లా

గంగారం మండలంలోని దుబ్బగూడెం, పోనుగొండ్ల, కామారం, కోమట్లగూడెం గ్రామ పంచాయతీల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ముడిగ వీరభద్ర పోతయ్య ఆధ్వర్యంలో,లి మాజీ జెడ్పీటీసీ లిఈసం రమ సురేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గిరగాని ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి జనగాం కృష్ణస్వామిలి లు పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి గ్రాడ్యుయేట్లకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో ఎమ్మెల్సీ ఓటు ఉన్నవారు కూడా మళ్లీ కొత్తగా ఫారం-18 ద్వారా నమోదు చేసుకోవాలని, నవంబర్ 6 చివరి తేదీ లోపు అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. డిగ్రీ అర్హత కలిగిన యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు తమ ఓటును నమోదు చేసుకోవడం ద్వారా విద్యావంతుల గళాన్ని శాసనమండలిలో వినిపించే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మోత్కులగూడెంలో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్..

- **విజేతగా దేవరకొండ హరీష్ జట్టు.. రన్నరప్‌గా మొలుగూరి కమల్ జట్టు**
- **విజేతలకు బహుమతులను అందజేసిన కౌన్సిలర్స్**



కరీంనగర్/ జమ్మికుంట/ నవంబర్ 02/ అక్షరం న్యూస్: యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, యువతలో ఐక్యత, స్నేహభావం, క్రమశిక్షణను పెంపొందించే లక్ష్యంతో మోత్కులగూడెం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో గ్రామానికి చెందిన యువ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆటతీరుతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.టోర్నమెంట్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. జట్లు పరస్పరం పోటీపడుతూ ప్రతిభను చాటుకున్నాయి. చివరికి దేవరకొండ హరీష్ జట్టు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి విజేతగా నిలవగా, మొలుగూరి కమల్ జట్టు రన్నరప్‌గా నిలిచింది.ఈ సందర్భంగా విజేతలు, రన్నరప్ జట్లకు అభినందనలు తెలియజేస్తూ విజేతలకు బహుమతులను కౌన్సిలర్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు యువతలో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలు, సామాజిక కార్యక్రమాలపై ఆసక్తి చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి విష్ణువర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనగంటి మధు తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల సాకారం

- షబానా బేగం ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన ఠాకూర్ అయోధ్య సింగ్, కార్పొరేటర్ రజిని రవి



జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ నాయకుడు ఠాకూర్ అయోధ్య సింగ్ అన్నారు. రామగుండం 29వ డివిజన్‌కు చెందిన షబానా బేగం ఇటీవల ఇందిరమ్మ ఇంటి మంజూరు ఉత్తర్వుల ప్రతిని అందుకోగా, సోమవారం ఆమె ఇంటి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఠాకూర్ అయోధ్య సింగ్‌తో కలిసి 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి ఇంటి నిర్మాణ స్థలంలో ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఠాకూర్ అయోధ్య సింగ్ మాట్లాడుతూ నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన పేదలకు ఇళ్లను మంజూరు చేయడం ద్వారా వారి జీవితాల్లో భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ దారంగుల కుమార్, రామగుండం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్, కాంగ్రెస్ యువ నాయకుడు బల్వాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న చిన్నారికి భగవతి హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థిక సాయం



జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : తీవ్ర అనారోగ్యంతో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న రెండున్నరేళ్ల చిన్నారి యజ్ఞశ్రీ వైద్య ఖర్చుల కోసం శ్రీ భగవతి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. చిన్నారి చికిత్సకు సుమారు రూ.20 లక్షలు అవసరమని వైద్యులు అంచనా వేయడంతో, నిరుపేద కుటుంబానికి అండగా నిలిచేందుకు ఈ సహాయం అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షుడు కంకటి రవి గౌడ్ తెలిపారు. గతంలోనూ పలు అత్యవసర వైద్య పరిస్థితుల్లో పేద కుటుంబాలకు సంస్థ ఆర్థిక సహాయం అందించిందన్నారు. చిన్నారి చికిత్సకు సహాయం చేయదలచిన దాతలు 9666230100 నంబర్ ద్వారా నేరుగా కుటుంబానికి ఆర్థిక సాయం పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు కంకటి రవి గౌడ్, సభ్యులు పైడ సాయి కుమార్, భూక్యా రవి నాయక్, ధర్మాజ్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌కు తరలిన నేరేడుచర్ల బీఆర్ఎస్ శ్రేణులు..



సూర్యాపేట /నేరేడుచర్ల, నవంబర్ 2: అక్షరం న్యూస్

హుజూర్‌నగర్‌లో సోమవారం నిర్వహిస్తున్న ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు సన్నాహక సమావేశానికి నేరేడుచర్ల మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన కల్పించడం, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కార్యాచరణ రూపొందించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమని పార్టీ నాయకులు తెలిపారు.

వెంటిలేటర్‌పై ప్రాణాలతో పోరాడుతున్న చిన్నారి

యజ్ఞశ్రీకి భగవతి హెల్పింగ్ హ్యాండ్స్ ఆపన్నహస్తం

- చిన్నారి వైద్య చికిత్సకు రూ.20 వేల ఆర్థిక సాయం.. మానవత్వమే సేవకు చిరునామాగా సంస్థ

జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఆడుతూ పాడుతూ బాల్యాన్ని ఆనందంగా గడపాల్సిన రెండున్నరేళ్ల పసిపాప యజ్ఞశ్రీ అనారోగ్యంతో ఆసుపత్రి మంచానికే పరిమితమై, వెంటిలేటర్‌పై మృత్యువుతో పోరాడుతున్న హృదయవిదారక పరిస్థితి అందరినీ కలచివేస్తోంది. ప్లాస్మా డయాలసిస్ చికిత్స పొందుతున్న చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు నిరంతరం ప్రయత్నిస్తున్నారు. వైద్యుల అంచనా ప్రకారం చికిత్సకు సుమారు రూ.20 లక్షలు అవసరమవుతాయని తెలియడంతో నిరుపేద కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి ఆపత్కాలంలో ఆ కుటుంబానికి తాము ఉన్నామంటూ శ్రీ భగవతి హెల్పింగ్ హ్యాండ్స్ మానవతా హృదయంతో ముందుకొచ్చింది. చిన్నారి చికిత్సకు తమ వంతు చేయూతగా రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందించి ఆపన్నహస్తం అందించింది.



ఆర్థికంగా ఎంతటి ఇబ్బందులు ఎదురైనా ఓ చిన్నారి ప్రాణం నిలవాలనే ఆశతో సంస్థ అందించిన ఈ సాయం ఆ కుటుంబానికి కొంత ఊరటనివ్వడంతో పాటు, ఆపదలో అండగా నిలిచే మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. సేవ చేయడానికి సంపద ఒక్కటే ప్రామాణికం కాదని, ఎదుటివారి కష్టాన్ని అర్థం చేసుకునే హృదయం ఉంటే చాలని శ్రీ భగవతి హెల్పింగ్ హ్యాండ్స్ తన సేవా కార్యక్రమాల ద్వారా చాటిచెబుతోంది. గతంలోనూ అనేక అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ తన సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఆపదలో ఉన్న నిరుపేదలకు వైద్య సహాయం అందించడం ద్వారా సమాజంలో మానవతా విలువలను పెంపొందించే ప్రయత్నం చేస్తోంది. చిన్నారి యజ్ఞశ్రీ త్వరగా కోలుకొని తిరిగి ఆరోగ్యంగా ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, సంస్థ అందించిన సహాయాన్ని పట్టణంలోని పలువురు నాయకులు, ప్రముఖులు అభినందించారు. మరెందరో దాతలు ముందుకొచ్చి చిన్నారి చికిత్సకు తమ వంతు సహకారం అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కంకటి రవి గౌడ్, సభ్యులు పైడ సాయి కుమార్, భూక్యా రవి నాయక్, ధర్మాజ్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.60 లక్షలతో రామగుండం ఏరియా ఆసుపత్రిలో ఆరు నూతన డయాలసిస్ యంత్రాలు ప్రారంభం

- కిడ్నీ వ్యాధిగ్రస్తులకు నిరంతరాయంగా ఉచిత వైద్య సేవలు -- సింగరేణి సీఎంఓ కిరణ్ రాజ్ కుమార్, జీఎం లలిత్ కుమార్



జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు యాజమాన్యం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అత్యాధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే సంస్థ ప్రధాన లక్ష్యమని సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్, ఆర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. రామగుండం ఏరియా ఆసుపత్రిలో సుమారు రూ.60 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరు అత్యాధునిక డయాలసిస్ యంత్రాలను ఆదివారం వారు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎంఓ కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ గోదావరిఖని రామగుండం ఏరియా ఆసుపత్రిలో 2015లో డయాలసిస్ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. అప్పటి నుంచి సేవలందిస్తున్న పాత యంత్రాల కాలపరిమితి ముగియడంతోపాటు, గత మూడు నెలలుగా తరచూ మరమ్మతులకు గురవుతుండటంతో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని వివరించారు. ఈ సమస్యను గుర్తించిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీతో పాటు ఇతర కార్మిక సంఘాలు యాజమాన్యం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లాయని తెలిపారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం వెంటనే స్పందించి ఒక్కో యంత్రానికి సుమారు రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.60 లక్షలతో ఆరు నూతన డయాలసిస్ యంత్రాలను కొనుగోలు చేసి ఆసుపత్రిలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆర్జీ-1 ప్రాంతంతోపాటు భూపాలపల్లి, బెల్లంపల్లి, మందమర్రి తదితర ప్రాంతాలుంచి ప్రతిరోజూ సుమారు 1,900 మంది రోగులు వివిధ వైద్య సేవల కోసం రామగుండం ఏరియా ఆసుపత్రికి వస్తుంటారని తెలిపారు. నూతన యంత్రాల ఏర్పాటుతో కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా ఉచితంగా నాణ్యమైన డయాలసిస్ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎంఓ డాక్టర్ ప్రసన్న కుమార్, అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి కుమార్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు మడ్డి మల్లయ్య, రంగు శ్రీనివాస్, జీఎంకు ఎస్ఓ చంద్రశేఖర్, ఏజీఎం (ఈ అండ్ ఎం) కాశి విశ్వేశ్వర్ రావు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పీవో హనుమంతరావు, సంక్షేమ అధికారి శ్రీనివాస్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడిగా తుర్రం శ్రీను

- ముత్యాలంపాడు సర్పంచ్ కార్యదర్శి కల్లూరి కిషోర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /నవంబర్ 2 /అక్షరం న్యూస్:

ములకలపల్లి మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానికంగా నిర్వహించిన సమావేశంలో సంఘం అధ్యక్షుడిగా తిమ్మంపేట సర్పంచ్ తుర్రం శ్రీను, కార్యదర్శిగా ముత్యాలంపాడు సర్పంచ్ కల్లూరి కిషోర్‌లను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా మడకం విజయ రచ్చన్నగూడెం, సహాయ కార్యదర్శిగా గంపా సుజాత మాదారం, కోశాధికారిగా వాడే రాము గుట్టగూడెంతో పాటు మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు. అనంతరం నూతన అధ్యక్షుడు, కార్యదర్శి మాట్లాడుతూ.. సర్పంచుల హక్కుల పరిరక్షణకు, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఐక్యంగా కృషి చేస్తామన్నారు. ఇటీవల కమలాపురంలో స్థానిక సర్పంచ్ వర్గాల రాధకు సమాచారం ఇవ్వకుండా, ప్రోటోకాల్ పాటించకుండా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండలంలోని సర్పంచులు పాల్గొన్నారు.

అక్టోబర్‌లో బొగ్గు డిస్పాచ్‌లో 107 శాతం లక్ష్యం సాధించిన ఆర్‌జీ-1 ఏరియా

- కార్మిక సంక్షేమం, భద్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం



జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : సింగరేణి రామగుండం ఆర్‌జీ-1 ఏరియాలో అక్టోబర్ నెలలో బొగ్గు ఉత్పత్తి, రవాణా, కార్మిక సంక్షేమం, భద్రత, పర్యావరణ పరిరక్షణ, వైద్య సేవలు, నైపుణ్యాభివృద్ధి, సామాజిక బాధ్యత కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు ఏరియా అధికారులు తెలిపారు.

బొగ్గు రవాణాలో 107 శాతం లక్ష్యం

అక్టోబర్ నెలలో 3,47,200 టన్నుల బొగ్గు రవాణా లక్ష్యానికి గాను 3,72,472 టన్నుల బొగ్గును రవాణా చేసి 107 శాతం లక్ష్యాన్ని సాధించారు. అయితే మట్టి తొలగింపు పనుల్లో 25 లక్షల లక్ష్యానికి గాను 19,75,267 యూనిట్లు/టన్నుల మేర పనులు పూర్తి చేశారు.

కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యం

హెచ్‌బీఎల్‌ఐఆర్ఎస్ పథకం కింద 7 దరఖాస్తులు అందగా, 13 మందికి మంజూరు ఉత్తర్వులు జారీ చేశారు. సీపీఆర్ఎంఎస్ కింద 6,387 దరఖాస్తులు అందగా, 6,383 మందికి వైద్య కార్డులు జారీ చేశారు. ఉద్యోగులకు సంబంధించిన గ్రాట్యుటీ, సీఎంపీఎఫ్ రిఫండ్, పెన్షన్, ఎఫ్‌బీఐఎస్ఏ క్లెయిమ్‌లను ప్రాసెస్ చేశారు. అక్టోబర్ నెలలో 7 వైద్య అనర్హత కేసులు నమోదయ్యాయి.

సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు

కార్మిక కుటుంబాల భాగస్వామ్యంతో సద్దుల బతుకమ్మ కుటుంబ దినోత్సవం, దసరా వేడుకలను నిర్వహించారు. కార్మికుల హాజరు శాతాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కార్మికుల సంక్షేమం, ఉత్పత్తి లక్ష్యాల సాధన, సంస్థ అభివృద్ధికి ఏరియా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆర్‌జీ-1 ఏరియా అధికార ప్రతినిధి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజావాణికి మూడు అర్జీలు...



సూర్యాపేట,నేరేడుచర్ల నవంబర్ 2: అక్షరం న్యూస్

ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం మూడు దరఖాస్తులు అందినట్లు ఎంపీవో నాగరాజు తెలిపారు. వీటిలో గృహ నిర్మాణ శాఖకు సంబంధించి ఒకటి, రెవెన్యూ శాఖకు ఒకటి, కాలుష్య నియంత్రణ, గనుల శాఖకు సంబంధించి ఒక దరఖాస్తు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన 20 మంది అధికారులు పాల్గొన్నట్లు ఎంపీవో వెల్లడించారు.

గుడుంబా, మద్యపానంపై నిషేధం

- భారీ జరిమానాలు విధిస్తూ ఏకగ్రీవ తీర్మానం



మహబూబాబాద్ జిల్లా// గంగారం/ నవంబర్ 2(అక్షరం న్యూస్) మహబూబాబాద్: గంగారం మండలం దుబ్బగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో మద్యం, గుడుంబా రహిత గ్రామాలుగా మార్చేందుకు గ్రామస్తుల పూర్తి మద్దతు, సహకారంతో పాలకవర్గం, గ్రామ పెద్దలు సంచలన నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో గుడుంబా తయారీ, అమ్మకాలు, మద్యపానాన్ని పూర్తిగా నిషేధిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.?ఈ క్రమంలో నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాలు విధిస్తూ పంచాయతీ పాలకవర్గం కఠిన నిర్ణయాలు ప్రకటించింది.

తీర్మానించిన జరిమానాల వివరాలు:

గుడుంబా విక్రయదారులకు: ?25,000 నగదు జరిమానా

మద్యం విక్రయదారులకు: ?50,000 నగదు జరిమానా

మద్యం సేవించిన వారికి: ?15,000 నగదు జరిమానా

ఈ సందర్భంగా సర్పంచ్ పూనెం సంధ్యారాణి, ఉప సర్పంచ్ గోగు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... గ్రామంలో శాంతిభద్రతలు కాపాడటానికి, కుటుంబాల్లో వెలుగులు నింపడానికి, యువత భవిష్యత్తును కాపాడటానికే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిబంధనలు గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలకు వర్తిస్తాయని, ప్రతి ఒక్కరూ దీనికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వార్డు మెంబర్లు లక్ష్మణ్, కమలాకర్, పద్మ, నర్సమ్మ, సమ్మయ్య, యాకలక్ష్మి, సుగుణలతో పాటు గ్రామ పెద్దమనుషులు బండి సుధాకర్, జనగం లక్ష్మినారాయణ, పోలేబోయిన సమ్మయ్య, సువర్ణపాక నాగయ్య, వడ్లకొండ శ్రీను, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు, యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పూర్తి మద్దతు తెలిపారు.

దూడలకు ఉచిత నత్తల నివారణ మందులు

- సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ పి. రామకృష్ణ పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ములకలపల్లి /నవంబర్ 2/ అక్షరం న్యూస్:

పాడి రైతుల సంక్షేమం, పశుసంపద రక్షణే ధ్యేయంగా మండలంలో ఆవు మరియు గేదె దూడలకు ఉచిత నత్తల నివారణ (డీవార్మింగ్) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ పి. రామకృష్ణ తెలిపారు. నవంబరు 2 నుంచి 7వ తేదీ వరకు ఈ ప్రత్యేక కార్యక్రమం మండల వ్యాప్తంగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దూడల ఆరోగ్యమే పాడి రైతుల సమగ్ర అభివృద్ధికి పునాది అని స్పష్టం చేశారు. కడుపులో అంతర్గత పరాన్నజీవులు (నత్తలు) చేరడం వల్ల దూడల్లో రక్తహీనత ఏర్పడి, రోగనిరోధక శక్తి తగ్గడంతో పాటు ఎదుగుదల మందగిస్తుందని తెలిపారు. సకాలంలో డీవార్మింగ్ చేయించడం వల్ల దూడలు వేగంగా ఎదగడంతో పాటు భవిష్యత్తులో పాల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని వివరించారు. కావున మండలంలోని పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఆవు, గేదె దూడలకు తప్పనిసరిగా నత్తల నివారణ మందులు వేయించాలని కోరారు.

దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందుల పంపిణీ



సూర్యాపేట /నేరేడుచర్ల/ పెంచికలదిన్నె: నవంబర్ 02అక్షరం న్యూస్

పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ాానణబూ--ూూజూూణ కార్యక్రమం కింద సోమవారం పెంచికలదిన్నె గ్రామంలో ఆవు, గేదె దూడలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని మండల పశువైద్యాధికారి డాక్టర్ జె. నరేష్ ప్రారంభించారు. నట్టల నివారణ మందులతో దూడల ఎదుగుదల, ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పశువుల ఉత్పాదకత పెరుగుతుందని, రైతులందరూ ఈ ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు ఎల్లబోయిన లింగయ్య, గంటా నాగరాజు, ప్రథమ చికిత్సాధారి స్వప్న పాల్గొన్నారు.

పవర్ హౌస్ కాలనీ పార్కు పునరుద్ధరణ పనులు ప్రారంభం

- రూ.20 లక్షలతో ఆధునీకరణ.. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : రామగుండం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు పార్కుల పునరుద్ధరణ, సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు.స్థానిక పవర్ హౌస్ కాలనీలో గతంలో నిర్మించిన పార్కు పునరుద్ధరణ, అభివృద్ధి, సుందరీకరణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం జీఎం డి. లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ పార్కు శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం పార్కులో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో నిరుపయోగంగా ఉండి, అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారిన ఖాళీ స్థలాలను ప్రజలకు, చిన్నారులకు ఆహ్లాదాన్ని పంచే పార్కులు, క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. తిలక్ నగర్, 5 ఇంక్లైన్, 8 ఇంక్లైన్ కాలనీ, అంబేద్కర్ నగర్, శారదా నగర్, గంగా నగర్ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలను సుందరంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. పార్కుల్లో తోటమాలీలు, సిబ్బంది విశ్రాంతి కోసం గదులు, ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సుమారు 35 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటాగా రూ.5,500 చొప్పున అందించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్ల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలు, వైద్య కళాశాల, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలల అభివృద్ధితో పాటు స్టేడియంల ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గోదావరి తీరంలో పర్యాటక వసతులు కల్పించి రామగుండాన్ని విద్య, వైద్య, పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. విమర్శలను పట్టించుకోకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని, రామగుండాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.జీఎం డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ పవర్ హౌస్ కాలనీ పార్కును సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. సివిల్, అటవీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. సందర్శకుల నడకకు అనువుగా నూతన దారులు, పచ్చదనాన్ని పెంపొందించేలా లాన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొక్కల సంరక్షణ, పార్కు అవసరాల కోసం ప్రత్యేకంగా నీటి సంపు నిర్మించడంతో పాటు శిథిలావస్థకు చేరిన ప్రహరీ గోడలకు మరమ్మతులు పూర్తి చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య, అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి కుమార్, ఏఐటీయూసీ నాయకుడు మడ్డి మల్లయ్య, నాయకులు సదానందం, వడ్డేపల్లి శంకర్, స్థానిక కార్పొరేటర్లు వేగోళపు రమాదేవి శ్రీనివాస్, దాసరి మౌనిక రాజు, జంగంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జీఎంకు ఓఎస్డీ చంద్రశేఖర్, సివిల్ డీజీఎం వరప్రసాద్, అటవీ శాఖ డీజీఎం కర్ణ, అధికారులు కాశి విశ్వేశ్వరరావు, రెడ్డిమల్ల తిరుపతి, హనుమంతరావు, సింగరేణి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తుపాను ఎఫెక్ట్.. సూర్యాపేట జిల్లాకు హై అలర్ట్...

- నేటి సాయంత్రం 4 నుంచి రేపు మధ్యాహ్నం వరకు ప్రయాణాలు బంద్ చేయాలి..
- గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం..
- అధికారులతో కలెక్టర్ అత్యవసర వెబెక్స్ సమావేశం..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన..



సూర్యాపేట టౌన్ నవంబర్ 02 అక్షరం న్యూస్

బంగాళాఖాతంలో ఏర్పడుతున్న తుపాను ప్రభావం సూర్యాపేట జిల్లాపై ఉండే అవకాశం ఉందని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. జిల్లాలో బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో పాటు క్షేత్రస్థాయి సిబ్బందితో కలెక్టర్ అత్యవసర వెబెక్స్ సమావేశం నిర్వహించారు. తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

గంటకు 80 కిలోమీటర్ల వేగంతో గాలులు

తుపాను ప్రభావంతో జిల్లాలో గాలుల వేగం క్రమంగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, అర్ధరాత్రి 55 నుంచి 65 కిలోమీటర్లు, మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని సమావేశంలో వివరించారు. తుపాను తీరం దాటే ప్రభావం జిల్లాపై పడే అవకాశం ఉన్నందున ముఖ్యంగా దక్షిణ, నైరుతి ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు.

సాయంత్రం 4 నుంచి ప్రయాణాలు వద్దు

తుపాను ప్రభావం నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయొద్దని కలెక్టర్ సూచించారు. సాయంత్రం 4 గంటల నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటల వరకు ద్విచక్ర వాహనాలు, కార్లు, భారీ వాహనాల రాకపోకలను వీలైనంత వరకు నిలిపివేయాలన్నారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగులు, ప్రమాదకర నిర్మాణాల దగ్గర ఉండొద్దని హెచ్చరించారు. ఇళ్లలోని కిటికీలు, తలుపులు, రూఫ్ షీట్లు, బయట ఉన్న వదులుగా ఉండే వస్తువులను భద్రపరుచుకోవాలని సూచించారు.

లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా

లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు గ్రామాలు, బలహీనమైన భవనాలను గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. గుడిసెలు, తాత్కాలిక షెడ్లలో నివసించే వారిని పక్కా భవనాలకు తరలించాలన్నారు. ప్రతి గ్రామంలో ఎత్తైన ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భవనాన్ని సురక్షిత ఆశ్రయ కేంద్రంగా గుర్తించాలని సూచించారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వాగులు, వంకలు, బ్రిడ్జిలు, కాజ్‌వేలపై వరద ప్రవాహం ఉంటే రాకపోకలను నిలిపివేయాలని చెప్పారు.

స్కూళ్లకు ముందస్తు ఆదేశాలు

విద్యార్థుల భద్రత దృష్ట్యా మధ్యాహ్న భోజనం తర్వాత స్కూళ్లకు సెలవు ప్రకటించి పిల్లలను ఇళ్లకు పంపించాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు టీచర్లు కూడా ఇంటికి వెళ్లాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలను సురక్షితంగా ఇళ్లకు చేర్చాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు చెప్పారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులకు ఆహారం, తాగునీరు, రక్షణ కల్పించాలని ఆదేశించారు.

24 గంటలు అందుబాటులో అధికారులు

రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీరాజ్, వైద్య, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులు, కట్టలు, కాల్వల నీటిమట్టాలను ఇరిగేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాల న్నారు. విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. రోడ్లపై చెట్లు కూలినా, వరదలతో రాకపోకలకు అంతరాయం కలిగినా వెంటనే స్పందించేందుకు జేసీబీలు, ఇసుక బస్తాలు, ఇతర సామగ్రిని సిద్ధంగా ఉంచాలన్నారు. ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

గంటగంటకు పరిస్థితిపై నివేదిక

జిల్లాలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి కీలక శాఖ నుంచి ఒక అధికారిని కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలని సూచించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రతి గంటకు పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఫోన్ నెట్‌వర్క్, ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడితే పోలీస్ కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా సమాచారాన్ని జిల్లా కేంద్రానికి చేరవేయాలని సూచించారు. తుపాను వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమం లో ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, వెంకటరమణ, డీఈఓ శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ డిడి శ్రీనివాసరావు, డిఎస్ఓ మోహన్ బాబు, ఆర్టీవో పురుషోత్తం రెడ్డి, డిఐఈఓ సులోచన రాణి, ఆడిట్ ఆఫీసర్ శ్యామ్, డిటిడిఓ ఇరిగేషన్ ఫైర్ ఇతర సంబంధిత శాఖలు తదితరులు పాల్గొన్నారు.

స్థూపం బజార్ రోడ్డు సమస్య పరిష్కారానికి చైర్‌పర్సన్ ప్రత్యేక చొరవ..



ఖమ్మం/ వైరా నవంబర్ 2 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ 6వ వార్డు పరిధిలోని స్థూపం బజార్‌లో రోడ్డు గుంతలమయంగా మారడంతో గత కొంతకాలంగా స్థానిక ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. రోడ్డుపై గుంతల కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యను స్థానికుల ద్వారా తెలుసుకున్న వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా స్థూపం బజార్ రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు మట్టిని ట్రాక్టర్ల ద్వారా తరలించి, రోడ్డు మరమ్మతు పనులు చేపట్టించారు. తద్వారా రహదారిపై రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులను తగ్గించేలా చర్యలు తీసుకున్నారు.ఎన్నో రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థూపం బజార్ ప్రజల సమస్యపై స్పందించి తక్షణ చర్యలు తీసుకున్న చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి..


- అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు
- తప్పవు .. గ్రంధి ప్రవీణ్ కుమార్



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 2 (అక్షరం న్యూస్)

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కాంగ్రెస్ వాణిజ్య విభాగ అధ్యక్షుడు గ్రంధి ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని పలు బియ్యం దుకాణాలను ఆయన పరిశీలించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ సూచనల మేరకు రైస్ మిల్లర్లు, బియ్యం వ్యాపారులు ప్రభుత్వ నిర్ణీత ధరలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.26 కిలోల బియ్యం బ్యాగులపై ధరల వివరాలను వినియోగదారులకు కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. బీపీటీ బియ్యం కిలో రూ.66, ఆర్ఎన్ఆర్ బియ్యం కిలో రూ.74, హెచ్ఎంటీ బియ్యం కిలో రూ.79 చొప్పున విక్రయించాలని పేర్కొన్నారు. నిర్ణీత ధరల కంటే అధికంగా విక్రయించే వ్యాపారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.బియ్యం వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఎవరైనా అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే వినియోగదారులు సంబంధిత పౌర సరఫరాల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

నేడు.. జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి పర్యటన..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 2 (అక్షరం న్యూస్)

ఖమ్మం:రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో మంగళవారం పర్యటించనున్నారు. తొలుత ఉదయం 11 గంటలకు కూసుమంచి మండలం గంగబండ తండా వద్ద కొనసాగుతున్న వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తారు. తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తెల్దారుపల్లి లో గల చావిడి సెంటర్ ప్రాంతంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మధ్యాహ్నం 12:30 గంటలకు తిరుమలాయపాలెం మండలం గోపాలపురంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం 2:30 గంటలకు దమ్మాయిగూడెంలో తిరుమలాయపాలెం మండల లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను, కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తారు. అనంతరం ఏలువారిగూడెంలో బీటీ రోడ్డు నిర్మాణానికి, మధ్యాహ్నం 3 గంటలకు బీరోలు గ్రామంలో తాగునీటి నిల్వ ట్యాంక్ (ఓ హెచ్ ఎస్ ఆర్) నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం సాయంత్రం ఓ ప్రకటనలో తెలిపారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దిష్టిబొమ్మ దాహనంపై ఎస్టీ సెల్ జిల్లా ధర్మసాత్ దశరథ్ నాయక్ తీవ్రఖండన..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దిష్టి బొమ్మ దహనం చేసిన సిపిఎం నాయకుల చర్యలను ఖమ్మం జిల్లా ఎస్టీ సెల్ జిల్లా నాయకులు ధర్మసాత్ దశరథ్ నాయక్ తీవ్రంగా ఖండించారు...దశరథ్ నాయక్ మాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉన్నప్పటికీ, ప్రజా ప్రతినిధుల పట్ల ఇలాంటి అవమానకరమైన చర్యలకు పాల్పడడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, సమస్యలపై నిర్మాణాత్మకంగా పోరాడాలని సూచించారు. అదేవిధంగా హత్యా రాజకీయాలను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించదని న్యాయ నిర్ణయాలు నిర్వహించే అర్హత సిపిఎం నాయకులు లేదని అది పోలీస్ శాఖ వారు న్యాయశాఖ వారు చూసుకుంటారని తెలియజేసినారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారు.వారిపై ఇలాంటి చర్యలు పాల్పడటం బాధాకరమని పేర్కొన్నారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో వ్యక్తపరిచేలా తప్ప, వ్యక్తిగత అవమానాలకు దిగడం సమంజసం కాదని దశరథ్ నాయక్ స్పష్టం చేశారు.

గోళ్లపాడులో కాంగ్రెస్‌కు మరింత జోష్..

- బీఆర్ఎస్ నుంచి 30 కుటుంబాల చేరిక..
- మంత్రి పొంగులేటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై హస్తం గూటికి ..
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి

ఖమ్మం/ స్టాపర్ రిపోర్టర్ నవంబర్ 2 (అక్షరం న్యూస్)

ఖమ్మం: ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామంలో బీఆర్ఎస్‌కు చెందిన 30 కుటుంబాలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరాయి. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సోమవారం ఈ చేరికలు జరిగాయి. ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ మంత్రి పొంగులేటి.. ఇందిరమ్మ ఇళ్ల శీనన్నగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ల ద్వారా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తోందన్నారు.



గోళ్లపాడు గ్రామంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అంతర్గత రహదారుల విస్తరణ, డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు మంత్రి పొంగులేటి చొరవతో పూర్తయ్యాయని తెలిపారు.కాంగ్రెస్‌లో చేరిన వారిలో: ఆటో యూనియన్ అధ్యక్షుడు గడ్డమీద ఉపేందర్, మాజీ ఉపసర్పంచ్ దొంతిసర్పు రాంబాబు, మాజీ వార్డు సభ్యుడు చీకటిమళ్ల లక్ష్మీనారాయణ, గౌడ సంఘం నాయకుడు మడికంటి శ్రీను, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రుద్ర మధు, ఎస్సీ నాయకుడు పొన్నెకంటి రాంబాబు తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో: కాంగ్రెస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మండల నాయకులు మద్ది వీరారెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు రుద్ర ఉపేందర్, నాయకులు తేజావత్ పంతులు నాయక్, మద్ది వెంకటరెడ్డి, మందటి వెంకటరెడ్డి, శాబాదు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ వరి విత్తనాలు విక్రయించినవ్యాపారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

- నష్టపోయిన రైతుకు తక్షణమే పరిహారం అందించాలి..
- బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆపతి వెంకట రామారావు

ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 (అక్షరం న్యూస్)

ఈ వర్షాకాల సీజన్‌లో నకిలీ వరి విత్తనాలు సాగు చేసి తీవ్రంగా నష్టపోయిన బిల్లుపాడు గ్రామానికి చెందిన రైతు ఉప్పెర్ల శ్రీను సమస్యను సోమవారం తల్లాడలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆపతి వెంకట రామారావు తెలిపారు.రైతు శ్రీను తిరువూరు పట్టణంలోని గణపతి సీడ్స్, విత్తన దుకాణంలో కె ఎన్ ఎం-1638 వరి వంగడం విత్తనాలను కొనుగోలు చేసి తన పొలంలో సాగు చేసినట్లు తెలిపారు. సాధారణంగా ఈ వరి రకం సుమారు 130 నుంచి 135రోజులకు కోతకు రావాల్సి ఉండగా, రైతు పొలంలో సాగు చేసిన పంట కేవలం 60 రోజుల్లోనే చిన్నచిన్న కంకులు వేసి, ఆశించిన దిగుబడి లేక పూర్తిగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు.సాధారణ పరిస్థితుల్లో ఈ వంగడం ఎకరాకు సుమారు 35 నుంచి 40 బస్తాల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, ఈ పంట ద్వారా కనీసం 5--6 బస్తాల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాల నాణ్యతపై దుకాణ యజమానిని సంప్రదించగా, సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో పాటు బెదిరింపులకు పాల్పడినట్లు రైతు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.రైతు కొనుగోలు చేసిన విత్తనాల నమూనాలను, బిల్లులను మరియు పంట పరిస్థితిని వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి శాస్త్రీయంగా విచారణ నిర్వహించాలని ఆపతి వెంకట రామారావు డిమాండ్ చేశారు. విత్తనాలు నకిలీవని లేదా నాణ్యతా ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నాయని నిర్ధారణ అయితే, వాటిని విక్రయించిన దుకాణ యజమానిపై విత్తన చట్టాల ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.నకిలీ విత్తనాల కారణంగా రైతు పెట్టుబడి మాత్రమే కాకుండా, మొత్తం పంటను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, అందువల్ల రైతుకు జరిగిన వాస్తవ నష్టాన్ని అధికారులు అంచనా వేసి తగిన నష్టపరిహారాన్ని విత్తన విక్రయదారుడి నుంచి ఇప్పించాలని డిమాండ్ చేశారు.



రైతులను మోసం చేస్తూ నకిలీ లేదా నాసిరకం విత్తనాలు విక్రయించే వ్యాపారులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విత్తన దుకాణాలపై విస్తృత తనిఖీలు నిర్వహించి, నకిలీ విత్తనాల విక్రయాన్ని అరికట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆపతి వెంకట రామారావు, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి రాయల రమేష్, బాధిత రైతుల పేర్ల బాధితరైతు ఉప్పెర్ల శ్రీను, ఉప్పెర్ల సత్యంగా, వాడవల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం మహిళకు అమెరికాలో అరుదైన గౌరవం..

- సేవా స్ఫూర్తికి అంతర్జాతీయ గుర్తింపు.. ఓహియో బోర్డు వైస్ ప్రెసిడెంట్‌గా రాధికా రామసహాయం..
- పేదల కన్నీళ్లు తుడిచిన మానవత్వం.. ప్రతిభ, పట్టుదలతో ప్రపంచ స్థాయికి ఎదిగిన తెలుగు మహిళ..
- ఖమ్మం నుంచి అమెరికా వరకు.. సేవే ఆమె విజయానికి చిరునామా...

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ నవంబర్/ 2(అక్షరం న్యూస్)

ఖమ్మం గడ్డపై జన్మించి, తన ప్రతిభతో అమెరికాలో రాష్ట్ర స్థాయి బాధ్యతలను చేపట్టడం ఒక ఘనత అయితే.. పదవులతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం మరో ప్రత్యేకత. ఈ రెండింటినీ తన జీవితంలో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న మహిళ శ్రీమతి రాధికా రామసహాయం. అమెరికాలోని ఓహియో రాష్ట్ర మైనారిటీ డెవలప్‌మెంట్ ఫైనాన్సింగ్ అడ్వైజరీ బోర్డు (మ్యఫాబ్) వైస్ ప్రెసిడెంట్‌గా ఆమెకు బాధ్యతలు అప్పగించడం ఖమ్మం ప్రాంతానికి గర్వకారణంగా నిలుస్తోంది. ఓహియో గవర్నర్ మైక్ డివైన్ ఆమెను తిరిగి నియమించి ఈ కీలక బాధ్యతలు అప్పగించినట్లు అందిన సమాచారం ప్రకారం, ఆమెకు 2033 వరకు కొనసాగే ఏడేళ్ల పదవీకాలం లభించింది. ఇది ఆమెపై ఉంచిన విశ్వాసానికి, ఇప్పటివరకు అందించిన సేవలకు గుర్తింపుగా నిలుస్తోంది.

పదవి ఒక గుర్తింపు.. సేవే అసలైన వ్యక్తిత్వం!

సాధారణంగా ఉన్నత పదవులు, హోదాలు వ్యక్తులకు గుర్తింపును తీసుకొస్తాయి. కానీ రాధికా రామసహాయం ప్రయాణంలో సేవాభావమే ఆమె వ్యక్తిత్వానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలకు సహాయం అందించడంలో కార్డు (సెంటర్ ఫర్ అవాకేనింగ్ ఆ రూరల్ డెవలప్మెంట్) స్వచ్ఛంద సంస్థతో కలిసి ఆమె చేసిన కృషి ప్రశంసనీయం. అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం, సమస్యలతో సతమతమవుతున్న కుటుంబాలకు తోడ్పాటు అందించడం ద్వారా సమాజం పట్ల తనకున్న బాధ్యతను ఆమె చాటుకున్నారు.

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన సమయంలో ఎంతోమంది జీవితాలు చిన్నాభిన్నమయ్యాయి. ముఖ్యంగా ఉపాధి కోల్పోయిన వలస కార్మికులు తినడానికి తిండి లేక, కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అటువంటి క్లిష్ట సమయంలో కార్డు ద్వారా బాధితులకు సహాయాన్ని అందించడంలో రాధికా రామసహాయం భాగస్వామ్యం కావడం ఆమె మానవీయ కోణాన్ని ప్రతిబింబిస్తుంది. ఆకలితో అలమటిస్తున్నవారికి ఆహారం అందించడం, నిరాశలో ఉన్నవారికి భరోసా కల్పించడం వంటి సేవా కార్యక్రమాలు పదవుల కంటే మానవత్వానికే ప్రాధాన్యమిచ్చే ఆమె ఆలోచనా విధానాన్ని తెలియజేస్తాయి.

కుటుంబ విలువలే విజయానికి పునాది

ఒక వ్యక్తి ఉన్నత స్థాయికి ఎదగడం వెనుక ప్రతిభ, కష్టపడి పనిచేసే తత్వం ఎంత ముఖ్యమో.. కుటుంబం అందించే ప్రోత్సాహం, పెద్దల ఆశీస్సులు కూడా అంతే కీలకం. రాధికా రామసహాయం ఎదుగుదల వెనుక కుటుంబ పెద్దలు వీరా రెడ్డి, శ్రీమతి సుగుణమ్మల ఆశీస్సులు, వారు అందించిన విలువలు ఆమెకు బలమైన పునాదిగా నిలిచాయి. కుటుంబ గౌరవాన్ని కాపాడుకుంటూ, సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగాలనే స్ఫూర్తి ఆమె ప్రయాణంలో కీలక పాత్ర పోషించింది. అలాగే ఆమె తల్లిదండ్రులు రామసహాయం బుచ్చి రెడ్డి, శ్రీమతి నిర్మల అందించిన ప్రోత్సాహం, ధైర్యం, నమ్మకం ఆమెకు కొండంత బలాన్ని ఇచ్చాయి. జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా లక్ష్యంపై దృష్టి నిలిపి ముందుకు సాగాలనే తత్వం కుటుంబం నుంచి అందిన విలువలతో మరింత బలపడింది. కుటుంబ సభ్యుల ప్రోత్సాహాన్ని తన విజయానికి పునాదిగా మలుచుకున్న రాధిక.. వ్యక్తిగత ఎదుగుదలతో పాటు సామాజిక బాధ్యతకూ ప్రాధాన్యమిస్తూ తనదైన మార్గంలో ముందుకు సాగుతున్నారు.

ఖమ్మం నుంచి ఓహియో వరకు.. తెలుగు మహిళ విజయ ప్రస్థానం



ఖమ్మంలో జన్మించిన రాధికా రామసహాయం, రఘురామ్ రెడ్డిని వివాహం చేసుకున్న అనంతరం అమెరికాలో తన జీవిత ప్రయాణాన్ని కొనసాగించారు. అక్కడ తన ప్రతిభ, కృషి, సేవాభావంతో గుర్తింపు తెచ్చుకుంటూ రాష్ట్ర స్థాయి బోర్డులో వైస్ ప్రెసిడెంట్ బాధ్యతలను చేపట్టడం విశేషం. రెండు కుటుంబాల గౌరవాన్ని నిలబెడుతూ, తన జన్మభూమి ఖమ్మంతో అనుబంధాన్ని కొనసాగించడం ఆమె ప్రయాణానికి మరింత ప్రత్యేకతను జోడిస్తోంది. విదేశాల్లో స్థిరపడిన ఎంతోమంది భారతీయులు తమ వృత్తి, వ్యాపార రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. అయితే వ్యక్తిగత విజయాన్ని సామాజిక సేవతో మేళవించి, ఉన్నత బాధ్యతలను చేపట్టడం ద్వారా సమాజానికి ఉపయోగపడే ప్రయత్నం చేయడం ప్రత్యేకంగా నిలుస్తుంది. రాధికా రామసహాయం ప్రస్థానం ఈ కోణంలోనూ ప్రాధాన్యం సంతరించుకుంటోంది. ఆమెకు లభించిన తాజా బాధ్యత ఖమ్మం ప్రాంత ప్రజల్లో గర్వభావాన్ని కలిగించడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలను అందిపుచ్చుకోవాలనుకునే యువతకు ప్రేరణనిస్తోంది.

ఏడేళ్ల బాధ్యత.. మరింత సేవకు అవకాశం

2033 వరకు కొనసాగే ఏడేళ్ల పదవీకాలం రాధికా రామసహాయానికి మరో ముఖ్యమైన మైలురాయి. మైనారిటీ వర్గాల అభివృద్ధి, ఆర్థిక అవకాశాలకు సంబంధించిన అంశాల్లో పనిచేసే ఈ బోర్డులో వైస్ ప్రెసిడెంట్‌గా ఆమెకు లభించిన బాధ్యత.. తన అనుభవాన్ని, ఆలోచనలను విస్తృత స్థాయిలో ఉపయోగించుకునేందుకు అవకాశం కల్పిస్తుంది. ఈ పదవిలో ఆమె అందించే సేవలు మరింత మందికి ఉపయోగపడాలని ఖమ్మం ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఒక ఉన్నత పదవి సాధించడం విజయానికి కొలమానం కావచ్చు. కానీ ఆ విజయాన్ని సమాజానికి ఉపయోగపడేలా మలచుకోవడమే వ్యక్తిత్వానికి అసలైన గుర్తింపు. రాధికా ప్రయాణంలో కనిపించే కుటుంబ విలువలు, కృషి, పట్టుదల, సేవాభావం ఈ విషయాన్ని గుర్తుచేస్తాయి.

యువతకు స్ఫూర్తి.. మహిళా సాధికారతకు ప్రతీక

నేటి యువతకు రాధికా రామసహాయం ప్రయాణం ఒక సందేశాన్ని ఇస్తోంది. పుట్టిన ప్రాంతం చిన్నదైనా, లక్ష్యాలు మాత్రం ప్రపంచ స్థాయిలో ఉండవచ్చు. అవకాశాలను అందిపుచ్చుకోవాలనే తపన, నిరంతర కృషి, కుటుంబం అందించే ప్రోత్సాహం, సమాజం పట్ల బాధ్యత ఉంటే ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు. మహిళలు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి భౌగోళిక హద్దులు అడ్డంకులు కావని ఆమె ప్రస్థానం చాటుతోంది. అంతేకాదు, విజయాన్ని కేవలం వ్యక్తిగత హోదాతో కొలవకుండా.. మన ఎదుగుదల ఇతరులకు ఎంతవరకు ఉపయోగపడిందనే కోణంలోనూ చూడాలనే సందేశాన్ని ఆమె సేవలు అందిస్తున్నాయి. గ్రామీణ కుటుంబాలకు అండగా నిలవడం నుంచి అంతర్జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడం వరకు సాగిన ఆమె ప్రయాణం, పట్టుదలకు మానవత్వం తోడైతే విజయానికి మరింత అర్థం చేకూరుతుందని తెలియజేస్తోంది.ఖమ్మం మట్టిలో పుట్టి, అమెరికాలో ఉన్నత బాధ్యతను చేపట్టి, సేవాభావంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్న రాధికా రామసహాయం.. కుటుంబానికి గౌరవం, జన్మభూమికి గర్వకారణం, యువతకు స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా నిలుస్తున్నారు. ఆమె విజయ ప్రస్థానం మరెందరికో కొత్త లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, సమాజానికి ఉపయోగపడేలా తమ ప్రతిభను వినియోగించుకోవడానికి ప్రేరణ కలిగించాలని ఆకాంక్షిద్దాం.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దిష్టిబొమ్మ దహనంపై కేశవపురం ఉప సర్పంచ్ సాదం రమేష్ తీవ్రఖండన..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 (అక్షరం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దిష్టి బొమ్మ దహనం చేసిన సిపిఎం నాయకుల చర్యలను కేశవపురం గ్రామ ఉపసర్పంచ్ సాదం. రమేష్ తీవ్రంగా ఖండించి ఆయన మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉన్నప్పటికీ, ప్రజా ప్రతినిధుల పట్ల ఇలాంటి అవమానకరమైన చర్యలకు పాల్పడడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, సమస్యలపై నిర్మాణాత్మకంగా పోరాడాలని సూచించారు. అదేవిధంగా హత్యా రాజకీయాలను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించదని న్యాయ నిర్ణయాలు నిర్వహించే అర్హత సిపిఎం నాయకులు లేదని అది పోలీస్ శాఖ వారు న్యాయశాఖ వారు చూసుకుంటారని తెలియజేసినారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారు.వారిపై ఇలాంటి చర్యలు పాల్పడటం బాధాకరమని పేర్కొన్నారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో వ్యక్తపరిచేలా తప్ప, వ్యక్తిగత అవమానాలకు దిగడం సమంజసం కాదని సాదం. రమేష్ స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలి... ప్రజా ప్రతినిధుల పట్ల మర్యాదగా గౌరవంతో వ్యవహరించాలి కేశవపురం ఉపసర్పంచ్ సాదమ్. రమేష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దిష్టిబొమ్మ దహనం చేయడం అప్రజా స్వామీకం...

సిపిఎం నాయకుల చర్యలను తీవ్రంగా ఖండించిన వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా. సుధాకర్



ఖమ్మం/తల్లాడ నవంబర్ 2(అక్షరం న్యూస్)
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దిష్టిబొమ్మను సిపిఎం నాయకులు దహనం చేయడాన్ని ఖండించిన వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా. సుధాకర్ ఈ సందర్భంగా కాపా. సుధాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తేలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధుల పట్ల గౌరవం లేకుండా ఇటువంటి చర్యలకు పాల్పడడం సరైన పద్ధతి కాదు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పట్ల సిపిఎం నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ,ఏమైనా సమస్యలు ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి కానీ దిష్టిబొమ్మలు దహనం చేస్తూ రాజకీయ ఉద్రిక్తతలకు కారణం కావడం సమంజసం కాదు. ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్వాగతం పలుకుతాం. అయితే విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలి. రాజకీయ విభేదాలను వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా స్పందించడం తగదు. హత్య రాజకీయాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రోత్సహించదని కాపా. సుధాకర్ తెలియజేశారు.

సీపీఎం నాయకులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు దిష్టిబొమ్మ దహనం చేయడం సరికాదు..

- **తల్లాడ మండల మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య. అంజయ్య**
- **కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ హత్యా రాజకీయాలు చేయదు..**
- **సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.**



ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 (అక్షరం న్యూస్)
తల్లాడ మండలం మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య. అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదని, ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రజలకు మేలు చేసే విధంగా పాలన అందించడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని పేర్కొన్నారు.భట్టి విక్రమార్క మల్లు ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని, ఆయనపై సీపీఎం నాయకులు అనుచితంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమని, అయితే వ్యక్తిగతంగా దిష్టిబొమ్మలు దహనం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న భట్టి విక్రమార్క మల్లు పై అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని సీపీఎం నాయకులకు భూక్య. అంజయ్య సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని, ప్రజల మద్దతుతో మరింత అభివృద్ధి సాధిస్తామని భూక్య. అంజయ్య స్పష్టం చేశారు.

13న 'రణబాలి' ఓటీటీలోకి?

హైదరాబాద్, నవంబరు 2 టాలీవుడ్ కథానాయకుడు విజయ్ దేవరకొండ, నటి రష్మిక మందన్న జంటగా నటించిన చిత్రం 'రణబాలి' ఓటీటీ విడుదలపై ఆసక్తికరమైన వార్త ప్రచారంలోకి వచ్చింది. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్‌తో విజయ్ దేవరకొండకు ఇది రెండో సినిమా కాగా, రష్మికతో మరోసారి జతకట్టడం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ పీరియాడిక్ యాక్షన్ చిత్రానికి తొలుత మిశ్రమ స్పందన లభించినప్పటికీ, ఆ తర్వాత ప్రేక్షకుల ఆదరణ పెరిగినట్లు సమాచారం. తాజాగా ఈ సినిమా నవంబరు 13 నుంచి ఓటీటీలో అందుబాటులోకి రానున్నట్లు ప్రచారం జరుగుతోంది.

నెట్‌ఫ్లిక్స్ పోస్టుతో మొదలైన చర్చ

ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఇండియా తన సామాజిక మాధ్యమ ఖాతాలో 'రణబాలి' విడుదల తేదీని ప్రస్తావిస్తూ ఓ పోస్టు పెట్టినట్లు తెలుస్తోంది. నవంబరు 13, 2026 నుంచి సినిమా ప్రసారం కానున్నట్లు అందులో పేర్కొన్నారని సమాచారం. అయితే ఆ పోస్టును కొద్దిసేపటికే సంస్థ తొలగించింది. అప్పటికే కొందరు ప్రేక్షకులు దాని తెరచిత్రాలను భద్రపరచడంతో విడుదల తేదీ విషయం బయటకు వచ్చింది.

కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలు చేయదు..

- **తెలంగాణ రాష్ట్రంలో ఉనికిని కోల్పోయిన సిపిఎం పార్టీ అసత్య ఆరోపణలు, డ్రామాలు ఆపాలి..**
- **విలేకరుల సమావేశంలో**
- **తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు..**



ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 (అక్షరం న్యూస్)
తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రజల నాయకుడు భట్టి విక్రమార్క పై సిపిఎం నాయకులు చేస్తున్న నిరాధార అసత్య ఆరోపణలను తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు ఆదివారం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం మండల నాయకత్వం ఉనికి కోల్పోయి ప్రజల్లో పూర్తిగా పలసనైందని అందుకే ఇలాంటి చౌకబార్ రాజకీయాలకు పాల్పడుతుందని మండిపడ్డారు తల్లాడ మండలంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దిష్టిబొమ్మ దగ్ధం చేయడం వారి దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని ఇది ప్రజాస్వామ్యంలో క్షమించరాని నేరం అని అన్నారు. ఖమ్మం జిల్లాకు రాష్ట్రానికి బట్టి విక్రమార్క చేసిన సేవలను ప్రజలు గుర్తిస్తున్నారని ఆయన నిజాయితీ నిబద్ధత ఉన్న నాయకుడని ఇలాంటి మహోన్నత వ్యక్తి పై బురదల్లే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్లో ప్రజల సహించరని హెచ్చరించారు. సామినేని రామారావు హత్య ఘటన చాలా బాధాకరమని ఈ ఘటన కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వారు తెలిపారు. గతంలోనే కాంగ్రెస్ పార్టీ తరపున పోలీసు యంత్రాంగాన్ని కలిసి అసలైన నిందితులను వెంటనే పట్టుకుని లోతైన విచారణ జరిపి దోషులకు కఠినంగా శిక్ష పడేలా చూడాలని భాధిత కుటుంబానికి న్యాయం జరగాలని రామారావు ఆత్మకు శాంతి చేకూరేల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు గుర్తు చేశారు. శాంతి భద్రతల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ రాజీ పడదని చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. సిపిఎం నాయకులు ఇకనైనా తమ అసత్య ప్రచారాలు డ్రామాలు ఆపి పోలీసుల విచారణకు సహకరించి సామినేని రామారావు కుటుంబానికి న్యాయం జరగడంలో సహాయపడాలని లేని పక్షంలో ప్రజాక్షేత్రం లో తగిన మూల్యం చెల్లించక తప్పదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గొడుగునూరు లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, మల్లవరం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్, అంబేద్కర్ నగర్ సర్పంచ్ మర్కకట్ల బాబు, తెలగవరం సర్పంచ్ భూక్య కాళోజి, బిల్లుపాడు సర్పంచ్ కృష్ణవేణి,లక్ష్మీపురం సర్పంచ్ ఓబుల సీతారామరెడ్డి, మంగాపురం సర్పంచ్ నరసింహారావు, కొత్త వెంకటగిరి సర్పంచ్ దీవెల వెంకటేశ్వరరావు, లక్ష్మీపురం ఉపసర్పంచ్ బండి బాలసౌరి, బీసీ సెల్ తల్లాడ మండల అధ్యక్షులు కోడూరు రాము, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సంచలన నిర్ణయం

- **పంటల మార్పిడి కోసం వినూత్న ప్రయత్నం**
- **అపరాలు సాగు చేస్తే 500 రూపాయల బోనస్**
- **పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**



చొప్పదండి /కరీంనగర్, నవంబర్ 02(అక్షరం న్యూస్) చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల కోసం సంచలన నిర్ణయం తీసుకుంది.కరీంనగర్ జిల్లా చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పాలకవర్గం సోమవారం రోజున చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సమావేశమై తమ సంఘ పరిధిలోని గ్రామాల రైతుల (సహకార సంఘం సభ్యులు) కోసం వినూత్న ప్రయత్నం చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు తమ వంతు ప్రయత్నంగా ఒక అడుగు ముందుకు వేసి అపరాలకు (కంది, పెసర, బబ్బెర, శనగ, మినుములు) ప్రభుత్వ మద్దతు ధరకు అదనంగా క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించి కొనుగోలు చేస్తామని తీర్మానం చేశామన్నారు. పంటల మార్పిడి లక్ష్యంతో పాటు ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన కరువు పరిస్థితులను తట్టుకునేందుకు నీటి వనరులను పొదుపుగా వాడాలని, విద్యుత్ ను ఆదా చేసేలా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లేలా బోనస్ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సొసైటీ పరిధిలోని రైతులు ఎక్కువగా వరి పంట సాగు చేస్తున్నారని, పంట చేతికొచ్చే సమయాన కొన్నిసార్లు చివరి తడికి నీళ్లు అందక ఇబ్బందులు పడటంతో పాటు ఒకే పంటను సాగు చేయడంతో సరియగు దిగుబడులు రావడం లేదన్న ఆలోచనతో వరికి ప్రత్యామ్నాయంగా అపరాల సాగును ప్రోత్సహించాలని నిర్ణయించామన్నారు. రైతులు పండించిన అపరాలను సంఘం ఆధ్వర్యంలోనే కొనుగోలు చేసి వాటిని ప్రాసెసింగ్ చేసి వినియోగదారులకు తక్కువ ధరలో నాణ్యమైన పప్పు దినుసులుగా మార్చి అందించడానికి దాల్ మిల్లును ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశంలోనే చొప్పదండి వ్యవసాయ సహకార సంఘంనకు ఉన్న పేరును కాపాడుకుంటూనే రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గ ఆమోదంతో ఈ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిజానపురం చందు, సీఈఓ తిరుపతి రెడ్డి, వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్, డైరెక్టర్లు లింగంపల్లి దేవదాసు, పెద్దిరెడ్డి గణపతి రెడ్డి, కొట్టె చందు, మారు తిరుపతి రెడ్డి, గాండ్ల రాజయ్య, గంకిడి కృష్ణా రెడ్డి, చొక్కుల కనకయ్య, కుర్ర రాజయ్య, పూదరి సత్యం, భక్తు లక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో వల్లాపురానికి రెండు బోర్లు!

- **ఫొటోలతో సహా ఆధారాలు చూపించిన**
- **సర్పంచ్ మన్నెం హనుమంతరావు..**
- **శీలం రామకృష్ణ ఇంటి సమీపంలో ఒకటి..**
- **ముస్లిం సమాధుల వద్ద మరొకటి**



ఖమ్మం/వైరా నవంబర్ 2 (అక్షరం న్యూస్)
గ్రామ అభివృద్ధి పనుల విషయంలో మాటలకే పరిమితం కాకుండా, తాను చేసిన కృషికి సంబంధించిన ఆధారాలను ఫొటోలతో సహా ప్రజల ముందుంచారు వల్లాపురం గ్రామ సర్పంచ్ మన్నెం హనుమంతరావు. ఎంపీ నిధులతో గ్రామానికి రెండు బోర్లు మంజూరు చేయించేందుకు స్వయంగా ఎంపీని కలిసి విజ్ఞప్తి చేయడంతో పాటు, బోర్లు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు పంపించినట్లు వివరించారు.గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇటీవల ఎంపీని కలిసి రోడ్లతో పాటు బోర్లు కూడా మంజూరు చేయాలని కోరినట్లు సర్పంచ్ తెలిపారు. సుమారు నెల రోజుల క్రితం మరోసారి బోర్ల అంశాన్ని ఎంపీ దృష్టికి తీసుకెళ్లి మూడు బోర్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. అయితే ప్రస్తుతానికి రెండు బోర్లకు ప్రతిపాదనలు పంపించాలని ఎంపీ సూచించడంతో గ్రామంలో అవసరమైన ప్రాంతాలను గుర్తించారు.ఇందులో భాగంగా శీలం రామకృష్ణ ఇంటి సమీపంలో ఒక బోరు, ముస్లిం సమాధుల వద్ద మరొక బోరు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పంచాయతీ సిబ్బందితో ఆయా ప్రాంతాల్లో ఫొటోలు తీయించి, అవసరమైన వివరాలతో సంబంధిత ప్రతిపాదనలను మంజూరు కోసం పంపించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎంపీని కలిసి వినతిపత్రం అందించిన ఫొటోలు, బోర్లు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాల్లో తీసిన ఫొటోలను ప్రజల పరిశీలనకు ఉంచారు. బోర్ల కోసం తాను చేసిన ప్రయత్నాలకు సంబంధించిన ఆధారాలను బహిరంగంగా చూపిస్తూ, గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు.

అభివృద్ధి పనులపై ఎవరి కృషి ఉందో ప్రజలకు తెలియాలి.. ఆధారాలతోనే వాస్తవాలు వెల్లడించాలి అనే ఉద్దేశంతోనే ఫొటోలను ప్రజల ముందుంచినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలు వాస్తవాలను గమనించాలని, అభివృద్ధి కోసం చేస్తున్న ప్రయత్నాలను గుర్తించాలని కోరారు.

జర్నలిస్టుల సంక్షేమం.. హక్కుల సాధనే టీజేఎఫ్ లక్ష్యం....

- సమిష్టి కృషితోనే సమస్యలకు పరిష్కారం....
- జర్నలిస్టుల ఉద్యమ స్ఫూర్తి అల్లం నారాయణ...
- జిల్లాలో 1,200 అక్రిడిటేషన్ కార్డుల మంజూరు --
- టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 2 (అక్షరం న్యూస్)

జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టీజేఎఫ్) నిరంతరం పనిచేస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పేర్కొన్నారు. సమిష్టి కృషి, ఐక్యతతోనే జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో నినాదం పత్రిక ఆక్రీడేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా అక్రిడిటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నాయకత్వం ఎల్లప్పుడూ ముందుండి పోరాడాలని సూచించారు. జిల్లాలో అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర పోషించిందని, అల్లం నారాయణ నాయకత్వంలో కొద్దిమందితో ప్రారంభమైన సంఘం నేడు రాష్ట్రవ్యాప్తంగా బలమైన జర్నలిస్టు సంఘంగా ఎదిగిందని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లా అక్రిడిటేషన్ కమిటీలో టీజేఎఫ్‌కు ఒక్కరి ప్రాతినిధ్యం మాత్రమే ఉన్నప్పటికీ, చిన్నా పెద్దా పత్రికలనే తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టు కూ కార్డు మంజూరు చేయాలనే లక్ష్యంతో పోరాడామని తెలిపారు. అధికారులతో దశలవారీగా చర్చలు జరుపుతూ సమన్వయంతో వ్యవహరించడం ద్వారా జిల్లాలో 1,200 అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు కృషి చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్తంభమైన జర్నలిస్టులు ప్రజల పక్షాన నిలిచినప్పుడే పాత్రికేయ వృత్తికి నిజమైన గౌరవం లభిస్తుందని అన్నారు. పరిశోధనాత్మక వార్తలతో ప్రజా సమస్యలను, అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకురావడంలో ఆదినారాయణ చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో టీజేఎఫ్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నినాదం పత్రిక జిల్లా, మండల స్థాయి రిపోర్టర్లకు అక్రిడిటేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ టౌన్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వర రావు, నినాదం బ్యూరో ఇన్‌చార్జి బిక్కి గోపి, స్టాఫర్ నరసింహా రావు, సంగమేశ్వర ప్రసాద్, సత్తుపల్లి ఆర్ సి ఇంచార్జీ ధూపాటి నరేష్ రాజు, మాదవి వెంకయ్య, పాషా, కూరపాటి నరేష్ మహేష్,శ్రీనివాస్,శంకర్, పవన్, పాల్గొన్నారు.

దారా శ్రీనివాసరావుకు ఇండియన్ గ్లోరీ అవార్డు ప్రధానం..

- సినీహీరో సుమన్ చేతుల మీదగా సత్కారం..
- హర్షం వ్యక్తం చేసిన తల్లాడ లయన్స్ క్లబ్ ప్రతినిధులు..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 2(అక్షరం న్యూస్)

సమాజంలో పేదలకు లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన స్థానిక లయన్స్ ప్రతినిధి దారా శ్రీనివాసరావును ఇండియన్ గ్లోరీ అవార్డుకు ఎంపిక చేశారు. కళా రత్న మూవీస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపికలో భాగంగా శనివారం రాత్రి హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రసాద్ ల్యాబ్ లో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. సినీ హీరో సుమన్ చేతుల మీదుగా అవార్డును అందుకొని ఆయన శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందించారు. 2025బి 26 సంవత్సరాలకు కార్యక్రమాలు చేపట్టినందుకుగాను ఈ అవార్డును ఎంపికయ్యారు. ఈ సంవత్సరంతో పాటు గత పదేళ్లుగా పేద విద్యార్థులకు, అభాగ్యులకు, నిరుపేద వృద్ధులకు చేయూతన అందించి లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆయన ఎంపికయ్యారు. ఈ అవార్డు రావడం పట్ల తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కర్నాటి లక్ష్మారెడ్డి, సెక్రటరీ గులివిందుల సుధా నాయుడు, ట్రెజరర్ చల్లా రామాంజనేయ, తల్లాడ లయన్స్ క్లబ్ సభ్యులు, పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి టౌన్ నవంబర్ 02 అక్షరం న్యూస్ అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ బి.శ్రీరాములతో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన జోగుల లచ్చయ్య సర్వే నెంబర్ 429లో గల 7 గుంటల భూమికి పట్టాదారు హక్కులు ఇప్పించాలని దరఖాస్తు చేసుకోగా ధర్మారం తాసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామానికి చెందిన జాసోదపు లక్ష్మి తాము నిరుపేద కుటుంబానికి చెందిన వారమని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన గాజుల ప్రశాంత్ తాను శారీరక వికలాంగత్వం కల్గిన ఉండి డిగ్రీ పూర్తి చేశానని తనకు ఏదైనా ప్రభుత్వ ఆఫీసులో ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండం మండలం గోదావరిఖని 18 ఇంక్లైన్ కాలనీకి చెందిన గంట. నరసమ్మ గృహ జ్యోతి పథకం తన కుటుంబానికి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రామగుండం ఎంపీడీవోకు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

20 వ వార్డ్ స్మశానవటికలో నూతన బోర్ పంపు ఏర్పాటు..

కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో భూమి పూజ..



ఖమ్మం/ వైరా నవంబర్ 2 (అక్షరం న్యూస్) 20 వ వార్డ్ శాంతినగర్ స్మశాన వాటికలో దహన సంస్కార కార్యక్రమాల సమయంలో నీటి సౌకర్యం లేక పరిసర ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారు. ఈ విషయాన్నీ వార్డ్ నాయకులు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి విషయాన్నీ మిన్సిపల్ ఛైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ కి మున్సిపల్ కమీషనర్ కి మున్సిపల్ ఏఈ కి తెలియజేశారు.వారు కూడా వెంటనే స్పందించి బోర్ పంపు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయటం జరిగింది.ఈ రోజు భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ డిసిసి హెల్త్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 వ వార్డ్ ప్రజలకొరకు ఏర్పాటు చేస్తున్న ఈ బోర్ పంపు వారి స్మశాన వాటికలో నిర్వహించుకునే కార్యక్రమాలకు మరియు చుట్టుపక్కల వ్యవసాయ పనులు చేసుకుంటున్న రైతులకు, కూలీలకు త్రాగునీటి అవసరాలుకూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు, నాయకులు ఛైర్పర్సన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, 7 వ వార్డ్ కౌన్సిలర్ పణితి సైదులు,రత్నాకర్,ఉప్పలమడక మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల్ల హరినాద్, ఎదునూరి సీతారాములు, మాజీ కౌన్సిలర్ లక్ష్మి బాయి,రాజారావు, వార్డ్ నాయకులు వంకాడోత్ బిక్యా, పువ్వాళ్ళ రాము ఎస్ కె రహీం(పండు), నాగేశ్వరరావు, ఎస్ కె . సలీం దర్గయ్య,రాము, బాలమ్మ నాగమణి నసీమా,ఉపేందర్ రవి,బాబు నాగరాజు ముస్తఫా, సాయి,తంబి, గోపి పృథ్వి,తదితరులలు పాల్గొన్నారు.

నిందితుడు పిల్లి ప్రదీప్ రిమాండ్ ..

ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 2 (అక్షరం న్యూస్)

వైరా లో శనివారం సహుద్యోగిపై కత్తితో బ్యాంకు ఉద్యోగి పై దాడికి పాల్పడిన నిందితుడు అరెస్టు రిమాండ్ కుతరలింపుతెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకులో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి పైకత్తితో దాడి చేసి దాడికి పాల్పడిన సహోదయోగి నిందితుడు పిల్లి ప్రదీప్ ను ఈరోజు అరెస్టు చేసి రిమాండ్ గా తరలించినట్లు వైరా పట్టణ ఎస్ఐ పుష్పాల రామారావు తెలిపారు.

సామినేని రామారావు హత్యపై ప్రశ్నిస్తే సీపీఎంపై ఎదురుదాడా?

- కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల కమిటీ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన..సీపీఎం మండల కమిటీ
- హత్య రాజకీయాలపై చరిత్ర ఏమిటో తల్లాడ ప్రజలకు తెలుసు .. సీపీఎం



ఖమ్మం/ తల్లాడ టౌన్ నవంబర్ 2 (అక్షరం న్యూస్)

తల్లాడ: స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో సీపీఎం తల్లాడ మండల కమిటీ సమావేశం కళ్యాణ కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు సామినేని రామారావు హత్యను నిరసిస్తూ మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో సీపీఎం నాయకులు, కార్యకర్తలపై ఇటువంటి దాడులు జరగలేదని, కేవలం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలోనే సీపీఎం నాయకులు, కార్యకర్తలపై వరుస దాడులు జరుగుతూ, ముగ్గురు నాయకులు హత్యకు గురైన ఘటనలు చోటుచేసుకున్నాయని విమర్శించారు. ఈ ఘటనలను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా

భట్టి విక్రమార్క దిష్టిబొమ్మ దహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల కమిటీ స్పందిస్తూ సీపీఎం పార్టీపై, నాయకులపై చేసిన విమర్శలను సీపీఎం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. సీపీఎం నాయకులను సీపీఎం వారే హత్య చేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమైనవని, దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.గత 15 సంవత్సరాలుగా తల్లాడ మండల రాజకీయ చరిత్రను పరిశీలిస్తే ఎవరు ఏ రాజకీయ పార్టీలో ఉన్నారు? ఎవరు ఎవరిపై దాడులకు పాల్పడ్డారు? ఎవరి హయాంలో హత్యలు జరిగాయి? అనే విషయాలు ప్రజలందరికీ తెలుసన్నారు. అన్నారుగూడెం గ్రామంలో జరిగిన దొడ్డ కృష్ణయ్య హత్యకు కారకులెవరు? ఆ హత్య వెనుక కారణాలేమిటి? అనే విషయాలు తల్లాడ మండల ప్రజలకు తెలిసిన బహిరంగ రహస్యాలని పేర్కొన్నారు. అలాంటి చరిత్ర కలిగిన కాంగ్రెస్ నాయకులు సీపీఎం పార్టీపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.కాంగ్రెస్ పార్టీకి హత్యలతో రాజకీయాలు చేసే ఆలోచన లేదని చెబుతున్న నాయకులు,

సామినేని రామారావు హత్య జరిగిన వెంటనే చోటుచేసుకున్న పరిణామాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సామినేని రామారావు హత్య జరిగిన విషయం సీపీఎం నాయకులకు, కార్యకర్తలకు, గ్రామ నాయకులకు తెలియకముందే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పోలీస్ కమిషనర్ స్పందించి ప్రకటనలు చేయడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. హత్య జరిగిన గంటలోపే వారికి సమాచారం ఎలా అందింది? సమాచారం అందించిన వారెవరు? అనే విషయాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

ఈ హత్యపై సమగ్ర విచారణ జరిపించి, అసలు దోషులు ఎవరైనా సరే కఠినంగా శిక్షించాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు సీపీఎం నాయకులకు, కార్యకర్తలకు మూటలు ఇచ్చారని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నిజంగా ఎవరైనా డబ్బులు ఇచ్చినట్లయితే, ఎవరికి ఇచ్చారు? ఎప్పుడు ఇచ్చారు? అనే వివరాలను ఆధారాలతో సహా బహిరంగంగా వెల్లడించాలని సవాల్ విసిరారు. అటువంటి ఆధారాలు ఉంటే మీడియా ముందు పేర్లతో సహా ప్రకటించాలని, సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు తీసుకునేందుకు తాము కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ రాజకీయంగా బురదజల్లడం మానుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశంలో సీపీఎం మండల నాయకులు నల్లమోతు మోహన్ రావు, శీలం పకీరమ్మ, సత్తెనపల్లి నరేష్, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, నన్నే సాహెబ్, రాజు, బోయిన సైదులు పులి వెంకట నరసయ్య కట్ట దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

కంపచెట్లు తొలగించాలని గ్రీవెన్స్‌లో వినతి..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 (అక్షరం న్యూస్)

అన్నారుగూడెం నుండి తల్లాడ వెళ్లే కేతినేని థియేటర్ రోడ్డులో ఇరుపక్కల ఉన్న కంప చెట్లను తొలగించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే లో ఎంపీఓ శ్రీహరికృష్ణకు వినతిపత్రం అందించారు. రహదారికి ఇరుపక్కల కంప చెట్లు, పిచ్చి మొక్కలు ఉండటం వల్ల మూలమలుపులు వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఆ పిచ్చి మొక్కలు తొలగించాలని వినతిలో పేర్కొన్నారు. మూలమలుపుల వద్ద పిచ్చి మొక్కలు వేపుగా పెరిగి ప్రమాదకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నల్లమోతు మోహన్ రావు, పులి వెంకట నరసయ్య, సూదా హనుమంతరావు ఉన్నారు.

భగవద్గీత పోటీల్లో బాల భారతి విద్యాలయం విద్యార్థుల ప్రతిభ.

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 2 (అక్షరం న్యూస్) విశ్వహిందూ పరిషత్ వారు నవంబర్ 1 న ఖమ్మంలో నిర్వహించిన శ్రీమద్ భగవద్గీత కంఠస్థ పోటీల్లో స్థానిక బాల భారతి విద్యాలయం విద్యార్థులు రమణా. రాజి, రాయపాటి. రేష్మిత మరియు కటికి .హేమాన్విత అత్యంత ప్రతిభ కనబరిచి నగదు బహుమతిని అందుకున్నారు. ఈ పోటీల్లో 774 మంది పాల్గొనగా బాలభారతి విద్యాలయం విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. విద్యార్థుల ను కెఎస్ ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ , డైరెక్టర్ కోటగిరి శ్రావణి , ప్రిన్సిపల్ తాళ్లూరి రామారావు,భగవద్గీతకంఠస్థఉపాధ్యాయురాలుసునీత అభినందించారు.

విద్యుత్ బంద్..

ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 2 (అక్షరం న్యూస్) వైరా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో ఉదయం 10:30 నుండి 12:30 నిమిషాల వరకు లైన్ లో చెట్ల కొమ్మలు కొట్టడం కారణంగా టౌన్-1 ఫీడర్లో చలపతి వెంచర్,తల్లాడ రోడ్,బాటిలింగ్, బంకు కాలనీ, బ్రాహ్మణపల్లి, బోడేపూడి కాలనీ, కామిశెట్టి కళ్యాణమండపం ఏరియా, రింగ్ రోడ్, డాక్టర్ కోటయ్య హాస్పిటల్ ఏరియా, ఖమ్మం రోడ్డు రామాలయం గుడి ఏరియా,మధిర రోడ్డు, పాత కూరగాయల మార్కెట్ రోడ్,లీలా సుందరయ్య నగర్ , రాజశేఖర్ నగర్, సైదులు స్వామి గుడి ఏరియా, కమ్మ వారి కల్యాణ మండపం వెనుక ఏరియా, నామ ఆనందరావు వెంచర్,మధు స్కూల్, ఇందిరమ్మ కాలనీ, సోమవారం గ్రామం, ఏరియాలో విద్యుత్ అంతరాయం ఉంటుంది. కాబట్టి విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించాలని కోరారు.

గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు స్టూడెంట్ కిట్ సకాలంలో అందించాలి..

ఫుడ్ ప్రొవిజినల్ సంబంధించిన న్యాకప్ ద్వారా సప్లై జరగాలి..

విద్యార్థులకు ఆధార అనుసంధానం చేస్తూ ఫేస్ రికగ్నిషన్ సిస్టం నందు నమోదు చేలి..

గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ బి ఎం సంతోష్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /భద్రాచలం నవంబర్ 2 (అక్షరం న్యూస్) గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం కృతనిత్యంతో ఉన్నందున సంబంధిత హెచ్ఎం వార్డెన్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు సంబంధించిన పూర్తిస్థాయి దాటా యాప్ లో పొందుపరచాలని గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ మరియు డైరెక్టర్ బి ఎం సంతోష్ సంబంధిత పిఓలు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు డిటిడిఓ లకు సూచించారు. సోమవారం నాడు హైదరాబాదులోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలు ఇన్ఛార్జ్ వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు జిసిసితో సంబం ధం లేకుండా ప్రతి ఇన్ఛార్జ్ షన్ కు విద్యార్థుల్లోని విద్యార్థులకు మౌలిక వసతులు కనిపించటానికి అన్ని రకాల మెటీరియల్స్ మరియు ఫుడ్ ఫుడ్ ప్రొవిజన్ సంబంధించిన ఇండియన్ ప్రతినెల ఐదో తారీకు లోపు సంబంధిత హెచ్ఎం వార్డెన్ లు పంపించాలని అన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609